

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 376 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 25 మార్చి 2025 | వెల : 4/-




## విద్యా వ్యవస్థ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే

- ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చునీ
- కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని
- "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది
- ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్
- విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది.


# సుప్రీం తీర్పుపై టెన్షన్

- ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ..
- గత విచారణలో ఆపరేషన్ సక్సెస్..పేషంట్ డెడ్ అనే తీరు సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనర్హత పిటిషన్ల పెండింగ్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది
- మార్చి 25లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది
- అయితే, ఇప్పటి వరకు స్పీకర్, ఎమ్మెల్యేలు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. దీంతో, విచారణపై ఉత్కంఠ నెలకొంది.



ఢిల్లీ

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో రేపు విచారణ జరగనుంది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇక, గత విచారణలో ఆపరేషన్ సక్సెస్..పేషంట్ డెడ్ అనే తీరు సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనర్హత పిటిషన్ల పెండింగ్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే, ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి, హైకోర్టు రిజిస్ట్రార్‌కు నోటీసులు ఇచ్చింది. మార్చి 25లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు - మిగతా3లో




## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో కీలక నిర్ణయం తీసుకున్న 'సుప్రీం!

- జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు వెలుగు చూశాయన్న వార్తలు దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించారు.
- ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది
- జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది
- ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే.



## తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

- వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి
- 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి
- కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి
- అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి.
- అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు
- పంటనష్టం సంభవిస్తోంది
- వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం


# బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రిటీలకు ఊరట?

- ఈ కేసులో ఇప్పటిదాకా 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే.
- కొత్త సెక్షన్లు చేర్చి మరీ వీళ్లందరినీ కేసుల్లో నిందితులుగా మార్చినట్లుగా తెలుస్తోంది.
- ఈ కేసులో ప్రముఖులను సాక్షులుగా మార్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు సమాచారం.



హైదరాబాద్

ఇటు సినీ రంగ ప్రముఖులను, అటు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను హడలెత్తిస్తున్న బెట్టింగ్ యాప్స్ కేసులో మార్చి 24, సోమవారం కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటిదాకా 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. అయితే వాళ్లందరికీ ఊరట కలిగించే అవకాశం ఇప్పుడు కనిపిస్తోంది. తాజాగా ఈ కేసులో బెట్టింగ్ యాప్స్ ఓనర్లను పోలీసులు టార్గెట్ చేశారు. ఈ క్రమంలో ఇప్పటిదాకా 19 మందిపై కేసులు నమోదు చేశారు. కొత్త సెక్షన్లు చేర్చి మరీ వీళ్లందరినీ కేసుల్లో నిందితులుగా మార్చినట్లుగా - మిగతా3లో



## భారీగా పెరిగిన ఎంపీల జీతాలు

- గెజిట్ జారీ చేసిన కేంద్రం..
- ఎంపీల జీతాలతోపాటు అలవెన్సులు, ఫించన్లను సైతం సవరించింది.
- ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ
- పెరిగిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ ఒకటి నుంచి వర్తిస్తాయి



## రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ ముఖ్యమంత్రి

- ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా
- గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని
- రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా?
- ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలి
- కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది
- మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుంది

# కేబినెట్ కూర్పుపై కసరత్తు

- ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు..
- ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు
- ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు
- రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు
- సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది.



హైదరాబాద్

పార్టీ అధిష్టానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమా వేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు. సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు. మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది. ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది. వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి - మిగతా3లో

# అస్సాం అసెంబ్లీలో గందరగోళం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే తనపై దాడి చేసినట్లు డిప్యూటీ స్పీకర్ ఆరోపణ**



**గౌహతి:** అస్సాం అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే తనపై దాడి చేసినట్లు డిప్యూటీ స్పీకర్ ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యేతోపాటు ప్రతిపక్షం ఈ ఆరోపణలను ఖండించింది. సోమవారం అసెంబ్లీ సమావేశం ప్రారంభానికి ముందు హైడ్రామా జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. గత వారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను దూషించి, వారిపై భౌతిక దాడికి ప్రయత్నించిన బీజేపీ ఎమ్మెల్యే రూపజ్యోతి కుర్మీపై చర్యల కోసం అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలిపారు. కాగా, అసెంబ్లీలోకి వెళ్తున్న తనను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారని, కాంగ్రెస్ ఎమ్మెల్యే నూరుల్ హుడా తనపై దాడి చేసినట్లు డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ ఆరోపించారు. తన చేతికి రక్తం కారడాన్ని గమనించి అసెంబ్లీలోని ఫార్మసీకి వెళ్లినట్లు తెలిపారు. అక్కడ కట్టుకట్టించుకుని ఇంజెక్షన్ చేయించుకున్నానని, నొప్పికి మాత్రలు తీసుకున్నట్లు చెప్పారు. మరోవైపు డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ ఆరోపణలను కాంగ్రెస్ ఎమ్మెల్యే నూరుల్ హుడా ఖండించారు. నిరసనలో భాగంగా అసెంబ్లీకి వెళ్లే దారిని మాత్రమే తమ ఎమ్మెల్యేలు బ్లాక్ చేసినట్లు చెప్పారు. డిప్యూటీ స్పీకర్‌ను తాను కొట్టలేదని అన్నారు. కాగా, సీఎం హిమంత బిస్వా శర్మ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. సభ వెలుపల జరిగినందున విచారణ కోసం పోలీసులకు ఫిర్యాదు చేయాలని స్పీకర్‌ను కోరారు. అయితే సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించాలని, ఈ సంఘటనపై దర్యాప్తు కోసం హౌస్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకుడు దేబాబ్రత సైకియా డిమాండ్ చేశారు. కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్, సీపీఎం ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకెళ్లారు. అధికార బీజేపీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మరోవైపు ఈ సంఘటన దురదృష్టకరమని స్పీకర్ అన్నారు. అసెంబ్లీ భవనంలో ఇలాంటివి అస్సలు జరుగకూడదని చెప్పారు. భవిష్యత్తులో అందరూ జాగ్రత్తగా ఉండాలని, తోటి ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వాలని సూచిస్తూ సభను వాయిదా వేశారు.

# ఏక్‌నాథ్ షిండేపై అనుచిత వ్యాఖ్యలు.. కమెడియన్ కునాల్‌కు బిగ్ షాక్





ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేపై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించాయి. మరోవైపు.. శివసేన నేతల ఫిర్యాదు మేరకు పోలీసులు కమెడియన్ కమ్రాపై కేసు నమోదు చేశారు. క్రమాపై వ్యాఖ్యలను సీఎం ఫడ్నవీస్, మరో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తప్పుబట్టారు. ఈ ఘటనపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ..'కునాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఏకానాథ్ షిండేపై చేసిన వ్యాఖ్యలకు గాను కునాల్ కమ్రా క్షమాపణలు చెప్పాల్సిందే. నేను కామెడీకి వ్యతిరేకంగా కాదు.. కానీ, కామెడీ పేరుతో ఒకరిని అగౌరవ పరచడం సరికాదు. డిప్యూటీ సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడాల్సింది కాదు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛను ఇస్తుంది. అలా అని మీరు ఇతరుల స్వేచ్ఛను భంగపరచకూడదు. దానికి పరిమితులు ఉన్నాయి. అలా మాట్లాడి మీ తప్పును మీరు సమర్థించుకోలేరు' అంటూ కామెంట్స్ చేశారు. మరోవైపు.. డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మాట్లాడుతూ..'రాజ్యాంగ నియమాలకు వ్యతిరేకంగా ఎవరూ ప్రవర్తించకూడదు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు కట్టుబడి మాట్లాడాలి. చట్టం పరిధి దాటి వ్యవహరించకూడదు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను ఉద్దేశిస్తూ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఖార్ ప్రాంతంలోని ది యూనికాంటినెంటల్ హోటల్‌లోని హాబిటాట్ కామెడీ క్లబ్‌లో కునాల్ కమ్రా (%ఖబఋఖశ్రీ ఖుఎతీఖు%) షో జరిగింది. ఇందులో కుమ్రా.. డిప్యూటీ సీఎంను ఉద్దేశిస్తూ ఓ జోక్ వేశారు. 'శివసేన నుంచి శివసేన బయటికి వచ్చింది. ఎన్సీపీ నుంచి ఎన్సీపీ విడిపోయింది. అంతా గందరగోళంగా ఉందన్నారు. ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా 'దిల్ తో పాగల్ హై' అనే హిందీ పాటను రాజకీయాలకు అనుగుణంగా మార్చి అవమానకర రీతిలో పాడారు. దీంతో, కమెడియన్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తంచేసిన శివసేన కార్యకర్తలు.. ఆదివారం రాత్రి షో జరిగిన హోటల్‌పై దాడి చేశారు. హోటల్‌లోని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. కమ్రా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడ్డారు. కమెడియన్ వ్యాఖ్యలపై శివసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కమ్రాపై కేసు నమోదు చేశారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో కీలక నిర్ణయం తీసుకున్న 'సుప్రీం..!




ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు వెలుగు చూశాయన్న వార్తలు దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది. జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. అయితే, అంతకు ముందు జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించింది. ఆయన బదిలీని సాధారణ విధానం ప్రకారమే బదిలీ చేస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయమూర్తి ఇంట్లో నోట్ల వివాదంతో బదిలీకి సంబంధం లేదని పేర్కొంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. మంటలను అదుపు చేస్తున్న సమయంలో అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సగం కాలిపోయిన కరెన్సీ నోట్లను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ఈ నెల 14న జరిగింది. ఢిల్లీలోని లుటియెన్స్ ప్రాంతంలోని జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక దళం.. పోలీసు సిబ్బంది నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు సీజేఐ సంజీవ్ కన్నా ముగ్గురు సభ్యులతో ప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను జస్టిస్ వర్మ తీవ్రంగా ఖండించారు. తాను గానీ, కుటుంబీకులు గానీ ఎవరూ స్టోర్ రూమ్‌లో నగదును దాచిపెట్టేలదన్నారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్రగా అభివర్ణించారు. నగదు లావాదేవీలు బ్యాంకుల ద్వారానే జరుగుతాయని.. తాము సైతం యూపీఐ యాప్‌లను వాడుతామని.. కార్డులతోనూ లావాదేవీలు నిర్వహిస్తామన్నారు. ఉపయోగంలో లేని ఫర్నీచర్, సీసాలు, క్రాకరీ, పరుపులు, కార్పెట్లు, పాత స్పీకర్లు, గార్డెన్ వస్తువులను ఉంచేందుకు మాత్రమే స్టోర్ రూమ్‌ని వాడుతామన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ మార్కండేయ కట్జు తోసిపుచ్చారు. ఆయన కుటుంబం తనకు మూడు తరాలుగా తెలుసునన్నారు.

## భారీగా పెరిగిన ఎంపీల జీతాలు..



పార్లమెంట్ సభ్యుల వేతనాలు పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. ఎంపీల జీతాలతోపాటు అలవెన్సులు, ఫించన్లను సైతం సవరించింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. పెరిగిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ ఒకటి నుంచి వర్తిస్తాయని కేంద్రం పేర్కొంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నెలవారీ వేతనం ప్రస్తుతం రూ.లక్ష ఉండగా.. పెంపుతో రూ.1.24 లక్షలకు చేరింది. రోజువారీ భత్యం రూ.2వేల నుంచి రూ.2,500కి పెరిగింది. మాజీ ఎంపీల పెన్షన్ నెలకు రూ.25వేల నుంచి రూ.31వేలకు చేరింది. ఐదేళ్ల సర్వీస్ తర్వాత ప్రతి సంవత్సరం అదనపు పింఛన్‌ను రూ.2వేల నుంచి రూ.2,500 పెంచినట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్ల పెంపును ప్రకటించడం విశేషం. ఇంతకు ముందు 2018 ఏప్రిల్‌లో సిట్టింగ్, మాజీ ఎంపీలకు చెల్లించే జీతం, అలవెన్సులను కేంద్రం సవరించింది. ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఎంపీల మూల వేతనాన్ని నెలకు రూ.లక్షగా నిర్ణయించింది. 2018 సవరణ ప్రకారంగా, వేతనానికి అదనంగా ఎంపీలు కార్యాలయ నిర్వహణ, ఓటర్లతో సంబంధాలు కొనసాగించేందుకు నియోజకవర్గ భత్యంగా రూ.70వేలు పొందుతూ వస్తున్నారు. దాంతో పాటు నెలకు కార్యాలయ భత్యంగా రూ.60వేలు, పార్లమెంట్ సమావేశాల సమయంలో రోజువారీ భత్యంగా రూ.2వులు అందుకుంటున్నారు. తాజాగా అలవెన్సులు సైతం పెరగనున్నాయి. వీటితో పాటు ఎంపీలకు ఫోన్, ఇంటర్‌నెట్ కోసం వార్షిక భత్యం కేంద్రం చెల్లిస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి 34 ఉచిత దేశీయ విమాన ప్రయాణాలు, వృత్తిపరమైన, వ్యక్తిగత ఉపయోగం కోసం ఎప్పుడైనా ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణం సైతం చేసేందుకు అవకాశం కల్పించింది. రోడ్డు మార్గం ద్వారా వెళితే అలవెన్స్ సైతం పొందొచ్చు. ఎంపీలు సంవత్సరానికి 50వేల యూనిట్ల ఉచిత విద్యుత్, నాలుగువేల కిలో లీటర్ల నీటిని పొందుతారు.

## యోగి సర్కారుకు ఎనిమిదేళ్లు.. యూపీలో సంబరాలు



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగి ఆదిత్యనాథ్ సర్కారు ఎనిమిదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలోనూ బీజేపీ నేతలు సంబరాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు 'ఉత్తరప్రదేశ్ శ్రేయస్సు – ఎనిమిది వసంతాల బీజేపీ ప్రభుత్వం' అనే నినాదంతో గ్రామాలలో సందడి చేస్తున్నారు. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహించనుంది. రాష్ట్రంలోని బూత్‌ల నుండి జిల్లా ప్రధాన కార్యాలయాల వరకు అన్నిచోట్లా ఉత్సవాలు జరగనున్నాయి. మార్చి 24 నుండి జిల్లా స్థాయిలో వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ పథకాలను, ఇందుకోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఇంటింటికి చేరవేయనున్నారు. అసెంబ్లీ స్థాయిలో అభివృద్ధి సదస్సులు కూడా నిర్వహించనున్నారు. జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న ప్రధాన ప్రాజెక్టుల గురించి అందరికీ వివరించేందుకు యువమోర్చా బైక్ ర్యాలీలు నిర్వహించనుంది. గత ఎనిమిదేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి, అందరికీ తెలియజేయనున్నారు. ఏప్రిల్ 14న బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబా సాహెబ్ విగ్రహానికి బీజేపీ నేతలు పూలమాలలు వేయనున్నారు.

## విద్యా వ్యవస్థ ఆర్‌ఎస్‌ఎస్ అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే




**న్యూఢిల్లీ:** విద్యావ్యవస్థ పూర్తిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధీనంలోకి వెళ్లిపోతే దేశం నాశనమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా పార్టీల సిద్ధాంతాలు, విధానాల విషయంలో 'ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చునీ, కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని చెప్పారు. నిరుద్యోగ సమస్య, జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారంనాడు నిరసన తెలిపాయి. రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది. ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది. ఎవరికీ ఉపాధి అవకాశాలు రావు" అని అన్నారు. ఇండియన్ యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్లపై ఆర్‌ఎస్‌ఎస్ అధిపత్యం చెలాయిస్తోందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర యూనివర్శిటీల వీసీలను కూడా ఆర్‌ఎస్‌ఎస్ సిఫారసుతోనే నియమిస్తారని, దీనిని మనం ఆపాలని, ఈ విషయాలన్నీ విద్యార్థుల మందుకు విద్యార్థి సంఘాలు తీసుకువెళ్లాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత వారం పార్లమెంటులో మహాకుంభ్ ప్రస్తావన చేశారని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి కూడా ఆయన మాట్లాడి ఉంటే బాగుండేదని రాహుల్ అన్నారు. విద్యా వ్యవస్థపై కూడా ఒక్క ముక్క మాట్లాడలేదని అన్నారు. దేశంలోని వనరులన్నింటినీ అదానీ, అంబానీలకు, సంస్థలన్నింటినీ ఆర్‌ఎస్‌ఎస్‌కు అప్పగించడమే వారి మోడల్ అని విమర్శించారు. గత నెలలో యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులరేషన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో డీఎంకే నిర్వహించిన నిరసన కార్యక్రమంలోనూ రాహుల్ పాల్గొన్నారు. యూనివర్శిటీలు, కాలేజీల్లో టీచర్లు, సిబ్బంది నియామకాలకు సంబంధించిన యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ కేవలం ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాషను బలవతంగా రుద్దాలనే ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంగా ఆయన పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ ముఖ్యమంత్రి



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన దావత్ - ఏ -ఇఫ్తార్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డికి ఆ సోయి లేదు

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ ముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. "తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు' అని వ్యాఖ్యానించారు.

### పోచారం ఏం సలహాలు ఇస్తున్నారని.. అడ్వైజర్ పదవి

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈద్ ముబారక్ చెప్పేందుకు వస్తారని, మైనార్టీల బడ్జెట్ ఎందుకు ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని ఆయనను ప్రశ్నించండని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ప్రభుత్వానికి అడ్వైజర్ అయ్యారని, ఆయన ఏం సలహాలు ఇస్తున్నారో ప్రశ్నించాలని అన్నారు. మైనార్టీ గురుకులాలు కేసీఆర్ హయాంలో ఎలా ఉన్నాయి.. ఎప్పుడు ఎలా ఉన్నాయో పోచారం శ్రీనివాస్ రెడ్డి ని ప్రశ్నించాలని అని సూచించారు. బాన్సువాడకు సాగునీళ్లు రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, కానీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూడా ఇవ్వలేదు

ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కూడా విడుదల చేయడం లేదని, కొన్ని రోజుల్లోనే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుందని, ప్రభుత్వం వెంటనే ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం రూ. 1,800 కోట్లు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి పోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మొదట ఆ బకాయిలు క్లియర్ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారని, పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థులకు బకాయిలు ఇప్పించాలని సూచించారు.

### తులం బంగారం ఇచ్చారా?

కేసీఆర్ షాదీ ముబారక్ కింద రూ.లక్ష మాత్రమే ఇస్తున్నారు.. కాంగ్రెస్ ను గెలిపిస్తే రూ. 1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. మరి 15 నెలల్లో ఏ ఒక్కరికైనా రూ. 1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇచ్చారా? అని అడిగారు 15 నెలల్లో లక్షా 50 వేల కోట్లు అప్పులు చేసినా తులం బంగారం ఇవ్వలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నవారు బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు మొచ్చి గణేష్, సాయిబాబా, ఎజాజ్, రజాక్, సంపత్ గౌడ్, అయోషా ఫాతిమా, చాకలి సాయిలు, శివ సూరి , ఎండి ఆపోర్జ తదితరులు పాల్గొన్నారు

## కేబినెట్ కూర్పుపై కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

## బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రిటీలకు ఊరట?



-మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది. ఈ మేరకు మియాపూర్ పోలీసులు కోర్టులో మెమో సైతం దాఖలు చేశారు. అయితే ఈ కేసులో ప్రముఖులను సాక్షులుగా మార్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన ప్రముఖులకు ఇప్పటికే చాలామంది నోటీసులు పంపించారు. కొందరిని విచారించగా.. మరికొందరిని విచారించాల్సి ఉంది. ఈ క్రమంలో యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్మెంట్ రికార్డ్ చేసిన అనంతరం.. ఛార్జ్ షీట్ లో సాక్షులుగా చేర్చే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు తమ ప్రమేయం లేకుండా వాటిని ప్రమోట్ చేశామని, పర్యవసనాలకు ఊహించలేదని వివరణలు ఇస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్ లావాదేవీలపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసినట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్ కేసు విచారణ దశలో ఉంది. ఈ కేసులో పోలీసుల విచారణకు సహకరిస్తా. ఇకపై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయను

### బెట్టింగ్ యాప్ కేసు.. వారే టార్గెట్‌గా పోలీసుల యాక్షన్

రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. యాప్ల యజమానులే లక్ష్యంగా పోలీసుల చర్యలు చేపట్టారు. ఈ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా చేర్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. యాప్ నిర్వాహకులే టార్గెట్‌గా కొత్త సెక్షన్లు ప్రయోగిస్తున్నారు. మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఈ వ్యవహారంలో కోర్టులో మియాపూర్ పోలీసులు మెమో దాఖలు చేశారు. యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయనున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని ఛార్జ్ షీట్‌లో సాక్షులుగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు బెట్టింగ్ యాప్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఓవైపు ఇన్ఫ్లుయెన్సర్లను, యూట్యూబర్లను కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు యాప్స్ ప్రమోషన్స్ చేసిన వారి మీదనే కేసులు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా యాప్స్ ఓనర్స్‌పై ఫోకస్ చేశారు. ఇందులో భాగంగా సుమారు 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో వివిధ రకాల బెట్టింగ్ యాప్స్ ఉన్నాయి. వీరంతా కూడా కొంతకాలంగా ఈ బెట్టింగ్ యాప్స్‌కు యాజమానులుగా ఉన్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ వల్ల చాలా మంది నష్టపోయారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన వారిని మాత్రమే కాకుండా బెట్టింగ్ యాప్ ఓనర్లను లక్ష్యంగా చేసుకుని పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగానే ప్రమోటర్లను కాకుండా బెట్టింగ్ యాప్ యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు. ఇక.. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసి వారిని విచారణకు పిలిచి వారి వద్ద నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తున్నారు పోలీసులు. ప్రమోటర్స్ స్టేట్‌మెంట్లనే కాకుండా బెట్టింగ్ యాప్స్ యాజమాన్యులను కూడా ఇందులో భాగస్వాములను చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్ఫ్లుయెన్సర్లను చార్జ్‌షీట్‌లో సాక్షులుగా పరిగణించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు బెట్టింగ్ ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్ల చుట్టూ తిరిగి ఈ వ్యవహారం ఇప్పుడు బెట్టింగ్ యాప్స్ ఓనర్ల మెడకు చుట్టుకోబోతోంది.

## సుప్రీంకోర్టు తీర్పుపై టెన్షన్



-మొదటిపేజీ తరువాయి

ఆదేశించింది. అయితే, ఇప్పటి వరకు స్పీకర్, ఎమ్మెల్యేలు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. దీంతో, విచారణపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి అఫిడవిట్లు ఉన్నాయి. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి..'నేను ఎన్నడూ బీఆర్ఎస్ పార్టీ వీడలేదు. బీఆర్ఎస్‌కు నేను రాజీనామా చేయలేదు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ చేరలేదు. మీడియాలో వచ్చిన వార్తల్లో నిజం లేదు. అనర్హత పిటిషన విచారణకు అర్హత లేదు. నాకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను డిస్మిస్ చేయాలని కోరారు. అలాగే, కేటీఆర్ ఉన్న ఫొటోలు, పోస్టర్లను అఫిడవిట్‌లో జత చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలో తన ఫొటో ఉంచడంపై ఫిర్యాదు కాపీని కూడా జత చేశారు. మరోవైపు.. గూడెం మహిపాల్ రెడ్డి అఫిడవిట్ ఇలా ఉంది. అఫిడవిట్ ప్రకారం.. నేను మర్యాదపూర్వకంగానే సీఎం రేవంత్‌ను కలిశాను. వ్యక్తిగత హోదాలోనే ఆయనను కలిశాను. ఆ మీటింగ్‌కు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదు. నాకు పార్టీ మారే ఆలోచనే లేదు. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు హాజరవుతూనే ఉన్నాను. నేను బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిగానే కొనసాగుతున్నాను. ఏ దశలోనూ బీఆర్ఎస్‌ను వీడలేదు. మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేశారు. నాపై అనర్హత అనే ప్రశ్న తలెత్తదు. నేను స్వచ్ఛందంగా బీఆర్ఎస్ నుంచి తప్పుకున్నట్లుగా నా చర్యలను భావించవద్దు అని తెలిపారు.

# కేసీఆర్ ధీమా....ఏంటీ



**హైదరాబాద్ :** మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు. బెల్లం ఉన్న దగ్గరికే ఈగలు వస్తాయని.. ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కస్సున లేచారు. బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరేమో ఫాంహౌజ్‌లోనే ఉండండి అంటూ సెటైర్లు వేశారు. మీరు ఎన్ని కలలు కన్నా.. అధికారంలోకి రావడం అసంభవం అని తేల్చి చెప్పారు సీతక్క.అటు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం గులాబీ బాస్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని.. కేసీఆర్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. సింగిల్‌గానే కాదు.. కేసీఆర్ బీజేపీతో జతకట్టినా గెలవలేరని.. మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు. ఫాంహౌజ్‌లో ఉండి కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక విధ్వంస పునాధుల మీద.. రైజింగ్ తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని కాంగ్రెస్ చీఫ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కుటుంబం కోసం తెలంగాణ ప్రయోజనాలను పదేళ్ల పాటు ప్రధాని మోదీ ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్.రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా.. కేసీఆర్ వైఖరి మాత్రం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి రాకున్నా, ప్రజల్లోకి వెళ్లకున్నా.. ఫాంహౌజ్‌లో మకాం వేసి రాజకీయ మంటలు రాజేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. మళ్లీ గెలుస్తామని.. తాను మరోసారి ముఖ్యమంత్రి అవుతానంటూ.. కేసీఆర్ మైండ్ గేమ్ అడుతున్నారని అంటున్నారు. అమావాస్యకో, పున్నమికో.. ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు పార్టీ నేతలను రప్పించుకోవడం.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇవ్వడం కేసీఆర్‌కు రొటీన్ ప్రోగ్రామ్‌గా మారింది.కాంగ్రెస్‌లో ఏదో అయిపోతోంది.. అన్నివర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.. అంటూ ఫేక్ ప్రచారాన్ని ప్రజలపై బలంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నారు. ఈ కుట్రను గుర్తించే.. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ ప్రచారంపై ఫైర్ అవుతున్నారు. దోచుకుని దాచుకున్న బ్లాక్ మనీతో కేటీఆరే ఇదంతా చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాలో.. కేసీఆర్ ఫాంహౌజ్‌లో.. ఇద్దరూ కలిసి రేవంత్ సర్కార్‌ను బద్నామ్ చేసే కుతంత్రం అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు కాక మీదున్నాయి. మళ్లీ తానే సీఎం అవుతానంటూ కేసీఆర్ చేస్తున్న ఈ కామెంట్స్ మైండ్ గేమ్ మినహా మరోటి కాదని.. బీఆర్ఎస్‌కు అంత సీన్ లేదని.. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని తేల్చిచెబుతున్నారు హస్తం నేతలు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..



గత కొద్దిరోజుల నుంచి వాతావావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# సంపాదకీయం

## న్యాయబద్ధంగా పునర్విభజన ప్రక్రియ


2026వ సంవత్సరం సమీపిస్తున్న కొద్దీ పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన సమస్య ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ వివాదాస్పదంగా మారుతున్నది. నియోజక వర్గాలను స్తంభింపచేసిన గడువు ముగిసే సంవత్సరం ఇదే. 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కలతో తదుపరి దఫా పునర్విభజన తప్పక చేపట్టవలసి వుంటుంది. 1976 ఎమర్జెన్సీలో ఆమోదించిన 42వ రాజ్యాంగ సవరణ ఈ విధంగా స్తంభింప చేయాలని తొలుత నిర్ణయించింది. తరువాత వాజ్‌పేయి హయాంలో ఈ స్తంభనను 2026 వరకూ పొడిగించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రెండు అంశాలున్నాయి. 1. ప్రతి పదేళ్లకోసారి జరిగే జనాభా లెక్కల తర్వాత అక్కడ నమోదైన జనాభాను జాతీయ జనాభాతో పోల్చి ఆ నిష్పత్తి ఆధారంగా ప్రతి రాష్ట్రానికి వచ్చే పార్లమెంటరీ సీట్ల సంఖ్య, అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పున:పరిశీలన చేయడం. 2. జనాభా రీత్యా సాపేక్షంగా సమాన స్థాయిలో వుండేలా పార్లమెంటరీ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాదేశిక సరిహద్దులను పున:నిర్ణయించడం. 1976 రాజ్యాంగ సవరణ, తత్పర్యవ సానంగా వాజ్‌పేయి ప్రభుత్వం 2001లో చేసిన సవరణ కారణంగా 1981, 1991, 2001 దశాబ్దాల జనాభా లెక్కల తర్వాత పునర్విభజన కమిషన్లేవీ ఏర్పాటు కాలేదు. ఈ స్తంభన 2026తో ముగుస్తుంది గనక రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఈ సమస్య ముందుకొచ్చింది. తాజా జనాభా ఆధారంగా పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గి పోతుందనేది ఇక్కడ ప్రాథమికంగా వస్తున్న అభ్యంతరం. రాష్ట్రాల జనాభా పెరుగుదల రేట్లలో హెచ్చు తగ్గులే ఈ వ్యత్యాసానికి కారణం అవుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు సమర్థవంతమైన జనాభా నియంత్రణ చర్యలతో పెరుగుదల రేట్లు బాగా తగ్గించగలిగాయి. అదే సమయంలో కొన్ని రాష్ట్రాలలో ఇది చెప్పుకోదగినంతగా పెరిగింది. దీని ఫలితమేమంటే జనాభాను అదుపు చేయడంలో జయప్రదమైన రాష్ట్రాలకు శిక్ష విధించబడుతుంది. మరో వంక ఆ పని చేయని వాటికి ఎక్కువ సీట్లను బహూకరించి నట్లవుతుంది. పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు కూడా కొన్ని సీట్లు కోల్పోతాయని అంచనా వేస్తున్నారు. జనాభా నియంత్రణకు నాయకత్వం వహించిన దక్షిణాది రాష్ట్రాలు పునర్విభజనకు జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవడాన్ని అందుకే వ్యతిరేకిస్తున్నాయి. మీడియాలో కథనాలు వస్తున్నట్టుగా మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్యను ఇప్పుడున్న 543 నుంచి 848కి పెంచినా జనాభా ప్రాతిపదికన అయితే అయిదు దక్షిణాది రాష్ట్రాలకు 40 సీట్లు మాత్రమే పెరుగుతాయి. అదే మరోవైపున ఉత్తరప్రదేశ్ ఒక్కదానికే 63 సీట్లు, బీహార్‌కు 39 సీట్లు పెరుగుతాయి. ఈ విధంగా సీట్ల పంపిణీలో ఈ అసమానతలనే దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. తాజా జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ చేపట్టడం పట్ల వ్యక్తమవుతున్న ఈ వ్యతిరేకతకు సమాధానం గానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఏ దక్షిణాది రాష్ట్రానికీ సీట్లు తగ్గబోవనీ పైగా నిష్పత్తి సూత్రంతో పెరుగు తాయనీ పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటన కూడా అస్పష్టమైందిగానే వుంది. ఎందుకంటే నిష్పత్తి సూత్రం ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం తీసుకుంటారా లేక ప్రస్తుత సీట్ల నిష్పత్తి ప్రకారమా అనే స్పష్టత లేదు. జనాభా ప్రకారమే అయ్యేట్టయితే అప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లలో నిష్పత్తికి మించి వాటా వస్తుంది. ప్రస్తుత పరిస్థితిలో అనుసరించదగిన అత్యుత్తమ పద్ధతి ఏమంటే ప్రస్తుతం ఒక్కో రాష్ట్రానికి వున్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా పెంపుదల చేయడం. దీనివల్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించేందుకు మొత్తం సీట్ల సంఖ్య పెంచడంతో పాటు రాష్ట్రాల మధ్యలో ప్రస్తుతం వున్న సీట్ల నిష్పత్తిని కాపాడినట్లవుతుంది. జనాభా పెరుగుదల ప్రకారంగాక ఇప్పుడున్న సీట్ల కేటాయింపు మేరకే ప్రతి రాష్ట్రం అదనంగా సీట్లు పొందుతుంది. ఉదాహరణకు మొత్తం సీట్లు 800కు పెంచితే అప్పుడు తమిళనాడుకు వున్న 39 స్థానాలకు మరో 18 తోడై 57కు చేరుతుంది. ఆ విధంగా మొత్తం సీట్ల సంఖ్యలో ఇప్పుడున్న నిష్పత్తి అలాగే వుంటుంది. ఇదే ఫార్ములా ప్రకారం చేస్తే కేరళకు తొమ్మిది సీట్లు ఎక్కువగా పెరిగి 29కి చేరతాయి. ఇప్పుడు 80 స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌కు 38 పెరిగి 118 అయితే...25 సీట్ల పెంపుతో బీహార్‌కు 79 అవుతాయి. ఇవి ఇప్పుడు వాటికి వున్న దామాషా కొనసాగింపే అవుతాయి. కనుక మరింత మెరుగైన ప్రాతినిధ్యం కోసం మొత్తం సీట్ల సంఖ్యను పెంచే సందర్భంలో ఏ రాష్ట్రం కూడా వున్న సీట్లను కోల్పోకుండా చూసినట్లు అవుతుంది. ఏమైనా ఈ పద్ధతిపై ఏకాభిప్రాయం కుదరని పక్షంలో వుండే ఒకే ఒక ప్రత్యామ్నాయం పునర్విభజన ప్రక్రియను మరో పాతికేళ్లు వాయిదా వేయడమే. ఈ సమస్య చర్చించేందుకూ ఒక ఉమ్మడి వైఖరికి వచ్చేందుకుగాను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 22న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధాన పార్టీలనూ ఆహ్వానించారు. ఈ సంయుక్త సమావేశంలో తీసుకునే వైఖరితో పునర్విభజన సమస్యకు పరిష్కారం వేగం పుంజుకోవాలి.

# చరితార్థుడైన జర్నలిస్టు గణేశ్ శంకర్



భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు. అందులో కొందరు గుర్తింపు లేకుండా పోయారు. ఆలాంటి వారిని సందర్భం వచ్చినప్పుడల్లా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిన రెండు రోజుల తరువాత, మరొక అమర వీరుడు భారత దేశం కోసం తన ప్రాణాలను అర్పించాడు. 40ఏళ్ల వయసులో ఒక లక్ష్యం కోసం ప్రాణాలను పోగొట్టుకున్న అసలు సిసలైన దేశ భక్తుడు. అయితే దురదృష్ట వశాత్తూ చాలామంది ఆయనను, ఆయన త్యాగాన్ని మరచి పోయారు. ఆయన భగత్ సింగ్ లాంటి విప్లవ వీరులతో కలిసి పోరాడిన స్వాతంత్ర్య పోరాట యోధుడు, పాత్రికేయుడు, భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు, జాతీయోద్యమ కారుడు. అను వాదకుడు, ముఖ్యంగా హిందీ వార్తాపత్రిక "ప్రతాప్" వ్యవస్థాపక సంపాదకుడిగా సుపరిచితుడు. ఒక వార్తా పత్రిక వేదికగా,18 సంవత్సరాల పాటు బ్రిటిష్ వలస పాలనపై రాజీ లేని పోరు సల్పి పోరాడిన దమ్మున్న ఎడిటర్. విద్యార్థి ఆయనే గణేశ్ శంకర్ విద్యార్థి. అరుదైన వ్యక్తిత్వం కలిగిన గణేష్ శంకర్ తనకు తానే తన పేరు చివర "విద్యార్థి" (జ్ఞానాన్ని కోరేవాడు) అనే పదాన్ని చేర్చుకున్నాడు. గణేశ్ శంకర్ విద్యార్థి (26 అక్టోబర్ 1890– 25 మార్చి 1931) ఫతేపూర్ జిల్లా హాథ్‌గావ్ అనే గ్రామంలో ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. మంగోలి అనే గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే తండ్రి జయ నారాయణ్ శిక్షణలో ప్రాథమిక విద్యను అభ్యసించి తర్వాత మంగోలి, విదిశలలో హైస్కూలు విద్య చదివాడు. పేదరికం కారణంగా చదువు కొనసాగించ లేక గుమాస్తాగా, అధ్యాపకునిగా కాన్పూరులో పనిచేశాడు. ప్రజా జీవితం పట్ల, జర్నలిజం పట్ల ఆసక్తి కలిగివుండి జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. విప్లవ భావాలను ప్రచారం చేస్తున్న కర్మయోగి, స్వరాజ్య అనే హిందీ ఉర్దూ పత్రికలకు ఆయన పంపిణీ దారుగా పనిచేస్తూ క్రమేపీ ఆ పత్రికలలో రచనలు చేయడం ప్రారంభించాడు. ఆ క్రమంలో "విద్యార్థి" అనే కలం పేరును పెట్టు కున్నాడు. ఆయన ప్రతిభ చూసి పండిట్ మహావీర్ ప్రసాద్ ద్వివేది 1911లో తన హిందీ సాహిత్య మాసపత్రిక "సరస్వతి"లో ఉప సంపాదకునిగా ఉద్యోగం ఇచ్చాడు. అయితే సాహిత్యం కంటే వర్తమాన విషయాలు, రాజకీయాలలో ఉన్న ఆసక్తితో హిందీ రాజకీయ వారపత్రిక "అభ్యుదయ"లో ఉప సంపాదకునిగా ఆయన చేరాడు. 1913లో కాన్పూరుకు తిరిగి వచ్చి పాత్రికేయుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా తన జీవితాన్ని మలుచుకున్నాడు. "ప్రతాప్" అనే విప్లవాత్మక వారపత్రికను స్థాపించి తను మరణించే వరకు 18 సంవత్సరాలపాటు నడిపాడు. ఆ పత్రిక అనతి కాలంలోనే అన్నిరకాల అణచివేతలు వ్యతిరేకంగా పోరాడే పత్రికగా గుర్తింపు పొందింది. ఆ పత్రిక ద్వారా గణేష్ శంకర్ రాయబరేలీ రైతుల పక్షాన, కాన్పూరు మిల్లు కార్మికుల పక్షాన నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఫలితంగా పలుమార్లు న్యాయస్థానాలలో అభియోగాలను ఎదుర్కొని భారీ జరిమానాలను చెల్లించాడు. ఐదు సార్లు జైలుకు వెళ్ళి వచ్చాడు. 1916లో లక్నోలో మహాత్మా గాంధీని ఆయన తొలిసారి కలిసి జాతీయోద్యమంలో చేరాడు. 1917–18లలో హోమ్ రూల్ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కాన్పూర్ జౌళీ కార్మికుల మొదటి సమ్మెను ముందుకు నడిపించాడు. 1920లో ప్రతాప్ దినపత్రిక ఎడిషన్‌ను ఆరభించాడు. అదే ఏడాది రాయ్‌బరేలీ రైతాంగ పోరాటంలో అరెస్ట్ అయ్యి రెండేళ్ళు కఠిన కారాగారశిక్ష అనుభవించాడు. 1922లో విడుదలైన వెంటనే ఫతేగఢ్‌లో ఒక సభలో రాజ్య ద్రోహాన్ని ప్రేరేపించే విధంగా ప్రసంగించాడనే కారణంతో తిరిగి వెంటనే అరెస్టు చేశారు. ఫతేగఢ్‌లో జరిగిన ప్రావిన్షియల్ పొలిటికల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడిగా శంకర్‌కు దేశద్రోహ ప్రసంగానికి జైలు శిక్ష విధించ బడింది. 1924లో భగత్‌సింగ్‌కు సన్నిహితుడై ఆయన భగత్‌సింగ్‌తో కలిసి పోరాడాడు. తరువాత చంద్రశేఖర్ అజాద్‌కు కూడా సన్నిహితుడయ్యాడు. 1925లో స్వరాజ్ పార్టీ తరపున ప్రావెన్షియల్ శాసన సభలకు జరిగిన ఎన్నికలలో కాన్పూర్ నుండి శాసన సభ్యుడిగా ఎన్నికై 1929 వరకు కొనసాగాడు. 1929లో కాంగ్రెస్ పార్టీలో చేరాక తన సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 1928లో మజ్దూర్ సభను స్థాపించి మరణించే వరకూ నాయకత్వం వహించాడు. 1929లో యునైటెడ్ ప్రావిన్స్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించ బడ్డాడు. ఆ ప్రాంతంలో సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1930లో గోరఖ్ పూర్, న్యూ ఢిల్లీలలో జరిగిన హిందీ సాహిత్య సమ్మేళనాలకు హాజరయ్యాడు. అదే సంవత్సరం తిరిగి అరెస్టయి జైలుకు వెళ్ళాడు. గాంధీ – ఇర్విన్ సంధి ప్రకారం 1931 మార్చి 9న విడుదలయ్యాడు. కరాచీలో జరిగే కాంగ్రెస్ సమావేశాలకు హాజరు కావాలని తయార వుతుండగా అదే సమయంలో కాన్పూరులో మత ఘర్షణలు చెలరేగాయి. గణేశ్ శంకర్ విద్యార్థి అల్లరి మూకల మధ్య నిలబడి వారిని వారించి వేలాది మంది అమాయకుల ప్రాణాలను కాపాడాడు. వారిలో హిందువులు, ముస్లిములు కూడా ఉన్నారు. ఈ ప్రయత్నంలో ఆయనను ఒక అల్లరి మూక దారుణంగా పొడిచి చంపింది. అలా మత పరమైన ఘర్షణలు అడ్డుకునే క్రమంలో 1931 మార్చి 25న అమరుడు అయినాడు.

# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త గోవారికర్




భారత దేశం గర్వించదగిన శాస్త్రవేత్తలలో గోవారికర్ ప్రముఖులు. ఆయన అంతరిక్ష రంగంలో మరిచి పోలేని విశేష పరిశోధనలు చేసారు. భారత దేశంలో సైన్స్, టెక్నాలజీ శాఖ కార్యదర్శిగా,1991%–%1993 మధ్యకాలంలో అప్పటి భారత ప్రధాని దివంగత పి.వి.నరసింహారావుకు శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించారు. భారత మాన్సూన్ నమూనా పితామహుడిగా పేరు గాంచిన ఆయన తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో వాతావరణ మార్పులను సూచించే వ్యవస్థను రూపొందించిన తొలి శాస్త్రవేత్త. ఆయన ఇస్రో కు ఛీఫ్ గా తన సేవలందించారు. వాతావరణం, జనాభా రంగాలలో కూడా తన సేవలనందించారు. 'పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డుల గ్రహీత. వసంత్ రాంచోండ్ గోవారికర్ (1933 మార్చి 25 – 2015 జనవరి 2) పూణేలో లో ఒక బ్రాహ్మణ కుటుంబంలో మార్చి 25, 1933 న జన్మించారు. తరువాత ఆయన మహారాష్ట్ర లోని కోల్హాపూర్ జిల్లాలో ప్రారంభ విద్య, గ్రాడ్యుయేషన్ చేసారు. 1950ల ప్రారంభంలో పరిశోధనల నిమిత్తం ఇంగ్లాండు వెళ్లారు. ఆయన ఎం.ఎస్.సి, కెమికల్ ఇంజనీరింగ్ లో పి.హెచ్.డి లను డా.ఎఫ్.హెచ్.గార్నర్ అధ్వర్యంలో చేసారు. ఆయన పరిశోధనల ఫలితం "గార్నర్–గోవారికర్ సిద్ధాంతం". ఈ సిద్ధాంతం ఘన పదార్థాల నుండి ప్రవాహులకు ఉష్ణము, ద్రవ్యరాశిల బదిలీ గూర్చి విశ్లేషణ చేయబడిన గ్రంథము. 1959 నుండి 1967 వరకు ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో, ఆయన మొదట హార్వెల్‌లోని (బ్రిటిష్) అటామిక్ ఎనర్జీ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో, తరువాత సమ్మర్ ఫీల్డ్‌లో పనిచేశారు. ఈ సంస్థ రాకెట్ మోటారుల ఉత్పత్తిలో పేరెన్నిక గన్నది. ఆయన ఆక్స్ఫర్డ్ తో పాటు కేంబ్రిడ్జ్ ఎగ్జామినేషన్ బోర్డ్ యొక్క ఎగ్జామినర్స్ బయటి ప్యానెల్ సభ్యుడిగా మరియు పెర్గామోన్ యొక్క బాహ్య సంపాదకీయ సిబ్బందిగా కూడా పని చేశారు. అక్కడ అనేక శాస్త్రీయ పుస్తకాలను సవరించడంలో సహాయం చేశారు. డాక్టర్ విక్రమ్ సారాభాయ్ సారథ్యంలో, డాక్టర్ గోవారికర్ 1967 లో తిరువనంత పురంలోని తుంబాలోని అంతరిక్ష కేంద్రంలో ప్రొపెల్లెంట్ ఇంజనీర్‌గా చేరారు. తరువాత ఈ కేంద్రం ఇతర అంతరిక్ష పరిశోధన సంస్థలతో కలిసి 1972 లో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వి.ఎస్.ఎస్.సి) గొడుగు కిందకు వచ్చింది. డాక్టర్ గోవారికర్ 1973 లో కెమికల్స్ అండ్ మెటీరియల్స్ గ్రూప్ డైరెక్టర్ అయ్యారు, చివరకు 1979 లో సెంటర్ డైరెక్టర్ అయ్యారు. 1985 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1994 – 2000 మధ్య మరాఠీ విజ్ఞాన్ పరిషత్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. భారత దేశంలో మొట్ట మొదటి ప్రయోగ వాహనం ఎస్ఎల్వి 3, వి.ఎస్.ఎస్.సి డైరెక్టర్ గా ఉన్న కాలంలో విజయ వంతమైన విజయాన్ని సాధించింది. భారత దేశం యొక్క ప్రయోగ వాహనాల కోసం క్లిష్టమైన ఘన ఇంధన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా స్వదేశీగా... అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చడంలో డాక్టర్ గోవారికర్ వృత్తి పరమైన నాయకత్వాన్ని అందించారు. ఇస్రో సంబంధిత 'సాలిడ్ ప్రొపెల్లెంట్ స్పేస్ బూస్టర్ ప్లాంట్' అయన నాయకత్వంలో 5,500 ఎకరాలకు పైగా భూమిని ఏర్పాటు చేశారు. ఆయన అంతరిక్ష పరిశోధన, వాతావరణ అంచనా, ఇతర అంశాల పై పరిశోధనలు చేశారు. గోవారికర్ యూకే అటామిక్ ఎనర్జీ అథారిటీలో కూడా పనిచేశారు. ఆయన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన 1995 నుండి 1998 మధ్య పూణే విశ్వ విద్యాలయ ఉపకులపతిగా పనిచేశారు. ఆయన దేశంలోని మొట్టమొదటి రుతుపవనాల సూచన నమూనా వెనుక ఉన్న వ్యక్తి అయినందున 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ మాన్‌సూన్ మోడల్' గా ప్రసిద్ధి చెందారు. 1988 నుండి, ప్రభుత్వ వాతావరణ శాస్త్రవేత్తలు ఈ నమూనాను గోవారికర్ పేరు పెట్టారు. చాలా ఖచ్చితమైన రుతుపవనాల అంచనాలను ముందుగానే ఉపయోగిస్తున్నారు. పౌర సరఫరా, పంట పద్ధతులు, చమురు విత్తనాల దిగుమతి రంగాలలో తగిన సర్దుబాట్లు చేయడానికి ప్రణాళిక దారులకు ఈ నమూనా చాలా సహాయకారిగా నిరూపించ బడింది. దేశ ఉపగ్రహ పరిశోధన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రఖ్యాత శాస్త్రవేత్తల బృందంలో ఎపిజె కలాం, ఇ.వి. చిట్నిస్, ప్రమోద్ కాలే, యు.ఆర్. రావు వంటి వారి బృందంలో గోవారికర్ ఉన్నారు. ఆయనకు భారత దేశంలో ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ 1984 లో, పద్మభూషణ్ 2008 లో వచ్చాయి. ఆయన జనవరి 2 2015 శుక్రవారం నాడు పుణేలోని దీనానాథ్ మంగేష్కర్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.

# సాటిలేని మేటి సంపాదకులు

మానికొండ చలపతిరావు (1908 –1983) పత్రికా రచయిత, సంపాదకుడు, గ్రంథకర్త, సాహితీవేత్త, మానవతా వాది. నిర్భయమైన, నిష్పాక్షికమైన శక్తివంతమైన, పాఠకులను ఎంతగానో ఆకట్టుకునే రచనలకు చలపతి రావు, భారత దేశంలోనే ఇంగ్లీష్ జర్నలిజంలో గొప్ప సంపాదకులుగా మిగిలి పోయారు. భారతదేశ ప్రభుత్వం ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయడానికి ఆయనే ప్రధాన కారకులు. మానికొండ చలపతి రావు1908 సంవత్సరంలో విశాఖపట్నంలో జన్మించారు. బాల్యం నుండి ఆయన జర్నలిస్టు కావాలని అనుకోలేదు. అయితే వార్తా పత్రికలను మొదటి నుండి చివరి వరకు ఆసాంతం ఇష్టంగా చదివే అలవాటు చేసుకున్నారు. ఎం.ఏ., బి.ఎల్. పట్టాలను పొంది కొంతకాలం న్యాయవాదిగా పని చేశారు. ఆయన విశాఖ పట్నంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన "ఏథేనియం" అనే పేరుతో సాహిత్య సాంస్కృతిక సంస్థను నెలకొల్పి తాను కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత "పీపుల్స్ వాయిస్", "వీక్ ఎండ్", "హిందూస్థాన్ టైమ్స్" పత్రికలలో వేర్వేరు కాలాలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ 1938లో స్థాపించారు. జవహర్ లాల్ నెహ్రూ 1938 లో లక్నో నుండి ప్రారంభించిన "నేషనల్ హెరాల్డ్" దినపత్రికకు చలపతి రావు ను సహాయ సంపాదకునిగా నియమించారు. అయన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, రాజీ లేని, ఒత్తిళ్ళకు లొంగని శక్తివంతమైన సంపాదకీయాలు, వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, అతి తక్కువ మంది ఆయన అనుసరించిన పదబంధాలను, భాషపై పట్టును కలిగి ఉండేవారు. నేషనల్ హెరాల్డ్ మూసి వేయడం ద్వారా ది హిందూస్తాన్ టైమ్స్‌లో అసిస్టెంట్ ఎడిటర్‌గా పని చేయడానికి ముందు స్వాతంత్ర్య పోరాటంలో ప్రెస్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1946 లో అప్పటి ప్రభుత్వం మూసివేసిన తరువాత తిరిగి తెరిచినప్పుడు ఆయన నేషనల్ హెరాల్డ్ ఆఫ్ లక్నోకు సంపాదకులు అయ్యాడు. అదే పత్రికకు సంపాదకులుగా 1946 నుండి 1978 వరకు కొనసాగి నెహ్రూకు సన్నిహిత మిత్రుడై భారత దేశం లోని ప్రముఖ పత్రికా సంపాదకులుగా పేరుపొందారు. శక్తివంతమైన సంపాదకీయాలు మరియు వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు మాత్రమే అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, తక్కువ మంది ఆ పదబంధాన్ని కలిగి ఉండేవారు. యునెస్కో ప్రెస్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. ఆయన 1955 లో యుఎస్ ఎస్ఆర్, పోలాండ్ మరియు యుగోస్లేవియాలో పర్యటించిన జవహర్ లాల్ నెహ్రూతో కలిసి వచ్చిన ఇండియన్ ప్రెస్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. 1958 లో, ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. చలపతి రావు ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్స్టిట్యూట్ ఇనిషియేటింగ్ కమిటీ సభ్యులు కూడా.

# మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం



## రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్,మార్చి24** మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచకుంటే అసెంబ్లీ ముట్టడికి సైతం వెనుకాడబోయేది లేదని రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపు మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట సోమవారం మున్సిపల్ సంఘం మండల కార్యదర్శి టి.ఆనంద్ అద్వర్యం లో మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ సంస్థలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు.పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ అసెంబ్లీలో మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి అధీనంలోనే ఉందని,వెంటనే కార్మికులకు జీతాలు పెంచాలన్నారు. కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం జరిగి మరణించిన కార్మిక కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు.కార్మికుడు మరణిస్తే రూ.30 వేల రూపాయలు దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలన్నారు. పండుగ, జాతీయ,సిఎల్,సెలవులు అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అదే విధంగా 60 సంవత్సరాలు పైబడిన, అనారోగ్యం పాలైన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి ఒకసారి కిట్టు ఇస్తున్నారని,సంవత్సరానికి రెండు సార్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికల సమస్యలు పరిష్కరించకుంటే కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు.పోరాడితే పోయేదేమీ లేదు బానిక సంకెళ్లు తప్ప అని మండిపడ్డారు.పాలకులు ఎవరు వచ్చినా బడుగు, బలహీన వర్గాల సమస్య లు పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం నాయకులు ఏ.రాజు, ఏ.సాయిలు, నరసింహ, శ్రీకాంత్, నరేష్, పెంటయ్య, అండాలు, కలమ్మ, శాంతమ్మ, మంగమ్మ, శివరాణి,లక్ష్మమ్మ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో మత సామరస్యానికి ప్రతీక





## -రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,మార్చి 24** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.ఆదివారం రాత్రి సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ ఆధ్వర్యంలో దావత్ ఇఫ్తార్ అక్బరి మజీద్ లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి అతిథిగా పి.కార్తీక్ రెడ్డి హాజరయ్యారు.పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని,అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు.మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన..అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుం దన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు

# యాదాద్రి బోర్డులో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు స్థానం కల్పించాలి..

## కేశవరం ఆంజనేయులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు

**ఉప్పల్,మార్చి 24 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బోర్డులో వైదిక ఆగమ శిల్ప శాస్త్రంలో నిష్ణాతులైన విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మలను సభ్యులుగా నియమించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరం ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి బోర్డును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ బోర్డులో ఆగమ శిల్ప శాస్త్రం, విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ పంచడాయి శిల్పశాస్త్రంలో నిష్ణాతులైన వారిని నియమించి శిల్ప సంపదను అభివాదం చేస్తున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల సంఘం ప్రతినిధులు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖలకు ఆయన లేఖ రాసినట్లు తెలిపారు.యాదాద్రి బోర్డులో విశ్వ బ్రాహ్మణులకు విశ్వకర్మలకు తోటి కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విశ్వబ్రాహ్మణులకు, విశ్వకర్మలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఆయన కోరారు.



## బెల్లంపల్లిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి..

### క్యాంప్ ఆఫీస్ లో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి,మార్చి 24(సూర్య రేఖ)** వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సూచించారు.సోమవారం నియోజకవర్గంలోని ఏడు మండలాల ఎంపీడీవో,ఎంపీవోలతో కలసి నిర్వహించిన సమీక్షలో ఆయన పలు సూచనలు చేశారు.వేసవిలో ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల మీద సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, మండలాధికారులు,నియోజకవర్గ అధికారులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఉప్పల్ గౌడ సంఘం నాయకులు..

### స్మశాన వాటికకు ప్రహరీగోడ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి



**ఉప్పల్,మార్చి 24 (సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్ పురిలోని తన నివాసంలో ఉప్పల్ గౌడ సంఘం నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం స్మశాన వాటికలో ప్రవారీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,గౌడ సంఘం నాయకులు పల్లె రాజు కుమార్,నేర్థం భాస్కర్, అర్జున్ ,నవీన్ ,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,మార్చి 24 (సూర్యరేఖ)**ప్రపంచ క్షయవ్యాధి నివారణ సందర్భంగా సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు క్షయవ్యాధి అవగాహన కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉప్పల్ ప్రాంతంలో ఉన్న క్షయ వ్యాధి కలవారు తప్పనిసరిగా వైద్యులు సూచించిన విధంగా మందులు వాడలని,మంచి పోషక పదార్థాలు తీసుకోవాలని సూచించారు.అలా చేస్తే ఈ క్షయవ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ టీబీ సూపెర్వైసర్ శశిధర్ రెడ్డి,ఫార్మసిస్ట్ నగేష్, సూపర్వైజర్ భోగా ప్రకాష్,ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది,ల చిత్రపటాలను పెట్టాలని బిజెపి విజ్ఞప్తి.





**ఉప్పల్,మార్చి 24 (సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోడీ,రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ల చిత్రపటాలను మున్సిపల్ కార్యాలయంలో పెట్టాలని మున్సిపల్ కమిషనర్ కు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చిత్రపటాలను ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, రాష్ట్ర మహిళామోర్చ అధ్యక్షురాలు శిల్పరెడ్డి, బల్వంత చారి, బ్రహ్మాచారీ, ఈగ లక్ష్మణ్ తీగ. విఠల్ రావు,పంజాల శ్రవణ్ గౌడ్,శ్రీధర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, నర్సింహా రెడ్డి, అంజిరెడ్డి, పద్మ,నామ అనిత,దువ్వాల రమేశ్, ఆడెపు రమేశ్,సీదార్ల జాన్, భాగ్యరాజ్, స్వామిగౌడ్, సతీష్ రాజుచారి,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు





**శ్రీనగర్ కాలనీలో రూ. 62 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**ఉప్పల్,మార్చి 24 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో సుమారు రూ. 62 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... సీసీ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్న సమయాన జిహెచ్ఎంసి అధికారులు కచ్చితంగా జరుగుతున్న పనిని పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్ పాటించే విధంగా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. అదేవిధంగా పనులు జరిగే సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పనులు కూడా త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,బాణాల నారాయణరెడ్డి, అల్లిబిల్లి మహేందర్,శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, సభ్యులు, మనోహర్రావు, అంజయ్య, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, గొరిగే మల్లేష్,గొరిగే మహేష్, రణధీర్,శ్రీహరి రెడ్డి, రాములు, సత్యనారాయణ దేవేందర్ రెడ్డి,ప్రసాద్, కాజా,నాగరాజ్,రామ్ రెడ్డి,కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డలోనీ స్మశాన వాటికని మోడల్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతాం





**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మార్చి 24 (సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డలోని స్మశాన వాటికని మోడ్రన్ వైకుంఠధామంగా తీర్చిదిద్దాలని ఉప్పల్, బీరప్ప గడ్డ గౌడ సంఘం కులస్తులందరూ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ను కలిసి వారు కార్పొరేటర్ కు కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని వారి నివాసంలో కలిసి గౌడ కులస్తులు లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం గౌడ కులస్తులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్ లోని అన్ని స్మశాన వాటికలు మోడరన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దారని అభినందించారు. బీరప్పగడ్డ స్మశాన వాటికలో కనీస వసతులు లేవని ఎవరైనా చనిపోతే వ్యక్తిని పెట్టడానికి దింపుడు కల్లం లేదని, భూమిపైన పెట్టుకొని కార్యక్రమం చేపడుతున్నామని, స్నానాల గదులు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా బర్నింగ్ యూనిట్ లాంటి కనీస సౌకర్యాలు సరిగ్గా లేవని వాపోయారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారితో మాట్లాడుతూ. కచ్చితంగా వీలైనంత త్వరలో బీరప్ప గడ్డలోని స్మశాన వాటికని మోడల్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతాననీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,ఉప్పల్,బీరప్పగడ్డ గౌడ సంఘం కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించాలని ఎంపీడీవో కు వినతి..



**నిజాంపేట,మార్చి24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం పారిశుద్ధ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ప్రభుత్వం అందించడం లేదని స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి,కి సిఐటియు బాలమణి,ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పారిశుద్ధ కార్మికులు చాలీ చాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్నామని గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులను గురవుతున్నామన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పారిశుద్ధ కార్మికులకు జీతాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు బత్తులరాములు, కొమ్మటరవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**మల్లాపూర్,మార్చి 24(సూర్యరేఖ)**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మహిళ దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .మహిళలు సమాజానికి మూలస్తంభాలని,వారు కుటుంబాన్ని,సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తివంతమైన వారన్నారు. వారి కృషి,త్యాగం, అభిప్రాయ స్వాతంత్ర్యం మన అందరికీ ప్రేరణ అన్నారు. ప్రతి మహిళకు గౌరవం,సమానత్వం,ప్రోత్సాహం అందించేందుకు మనమందరం కృషి చేద్దామని తెలిపారు. మహిళా శక్తి దేశ అభివృద్ధికి పునాది అని స్త్రీ సమాజానికి ప్రేరణ, పురోగతికి మార్గదర్శి అని,స్త్రీలు ముందుకెళ్తే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తికి దారి చేసేద్దాం అని ప్రతి మహిళ గౌరవించబడే,స్వేచ్ఛగా తన కలలను నెరవేర్చుకునే సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం కృషి చేద్దాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మహిళ తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ



**బెల్లంపల్లి,మార్చి24 (సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సోమవారం కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బందితో మాట్లాడడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి. పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ ఎస్ఐ గంగారాంను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మావోయిస్టుల వివరాలు పోస్టర్ ను పరిశీలించి వారి గురించి సిబ్బందిని అడగడం జరిగింది. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనంను పరిశీలించి,జరుగుతున్న పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఎన్ ఐ బి ఇన్స్పెక్టర్ కర్ణాకర్,ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా..





**శివంపేట,మార్చి 24 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో కాసనబోయిన నరసయ్య అనారోగ్యంతో మృతి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి రూ. 5వేలు కుటుంబానికి అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన హమీర్ ఖాన్ వాళ్ళ నాన్న షేర్ ఖాన్ అనారోగ్యం బాగాలేక ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పరామర్శించారు. వారి సొంత నిధుల నుండి రూ. 5 వేలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మగ్దుంపూర్ తాజా మాజీ సర్పంచ్ సోము అశోక్,శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,శివంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగళ్ల లక్ష్మీనరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు,వంజరి కొండల్, ముయ్యడి సింహం,బసంపల్లి పోచయ్యగౌడ్,కత్తి శ్రీనివాస్,సాబీర్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌ను,రాజ్యాంగాన్ని అవమానించడమే బీజేపీ లక్ష్యం




### జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్‌లో సన్నాహక సమావేశంలో పరమేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి 24 (సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను,భారత రాజ్యాంగాన్ని అవమానించడమే లక్ష్యంగా దేశంలో బీజేపీ పని చేస్తోందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.బీజేపీ,దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను “అవమానించేలా” పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసరం మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల సన్నాహక సమావేశం సోమవారం బాలానగర్ లో సామ్రాట్ హెూటల్ జరిగింది.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ గా శోభారాణి, తదితరులు మాట్లాడారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...జనవరి 3న ప్రారంభించబడిన ఈ ప్రచారం జనవరి 26,2026న అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో రాజ్యాంగం,గణతంత్రం యొక్క 76 సంవత్సరాల జ్ఞాపకార్థం ‘సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర’తో జరిగే గొప్ప ర్యాలీతో ముగుస్తుందని అని చెప్పారు.దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకులను “కించపరచటానికి” బిజెపి నాయకత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ప్రధాన మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని హెూం మంత్రితో క్షమాపణ చెప్పిస్తారని మేము ఆశించామని..కానీ ప్రధాని అమిత్ శాకి మద్దతు ఇచ్చి అంబేద్కర్ ని అవమానించడంలో భాగస్వామి అయ్యారు” అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ అన్ని డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో విన్నవించిన బిజెపి నాయకులు




**రాజేంద్రనగర్,మార్చి 24** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సమస్యలను అధికారులు పరిష్కరించడం లేదని రాజేంద్రనగర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా గగన్ పహాడ్ లోని బస్తీలో రోడ్డు సరిగా లేదని ప్రజలు ప్రయాణాలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతోపాటు శివరాంపల్లిలో రైన్ వాటర్ పైప్ లైన్ వర్క్ చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా సూర్ రెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...స్థానికంగా సమస్యలను పరిష్కరించాలని గతంలో అధికారులను కోరిన పట్టించుకోలేదని అన్నారు.గత పది నెలలుగా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యకు శాస్త్ర పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామ రాహుల్ రెడ్డి, మాగాణి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నేడే తై బజార్ వేలంపాట..




**నిజాంపేట,మార్చి24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో నేడు గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10:30 మండల ప్రత్యేక అధికారి రమ్యశ్రీ అధ్యక్షతన 2025-2026 గాను తై బజార్ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి నర్సింలు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తై బజార్ వేలంలో పాల్గొనే వారు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు లేకుండా ఉండాలన్నారు.వేలం పాటలో పాల్గొనే వ్యక్తి రూ.10 వేలు డిపాజిట్ చెల్లించిన వారే మాత్రమే వేలంపాటలో పాల్గొంటారన్నారు.ఈ తై బజార్ వేలం కు గ్రామ ప్రజలు సకాలంలో చేరుకొని విజయవంతం చేయాలని కోరారు.

## మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి ప్రజాభిప్రాయ సేకరణ ఉపయోగం




### ప్రజాభిప్రాయ సేకరణతో మున్సిపాలిటీలో అనేక సమస్యల పరిష్కారం..
### బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారం ధూళిపాళ

**మణికొండ,మార్చి24** మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ ఎంతో ఉపయోగమని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల వ్యాఖ్యానించారు.గతంలోనూ అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాభిప్రాయ సేకరణ దోహద పడిందని ఆయన వివరించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ తరపున బీఆర్ఎస్ పార్టీ మార్నింగ్ వాక్ ను అంజలీ గార్డెన్ వీధులలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.అందులో భాగంగా ల్యాంకో హిల్స్ నుండి ఎగుడు దిగుడు రహదారులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రేడియేల్ రోడ్ అసంపూర్తిగా ఉన్న కారణంగా ప్రధాన రహదారిగా మారడంతో ట్రాఫిక్ సమస్య జాస్తిగా ఉండి ప్రమాదాలకు తావిస్తున్నదని,అందువలన కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్ అవసరం ఎంతైనా ఉందని మొరపెట్టుకున్నారని తెలిపారు.ఈ రహదారి మధ్య మధ్యలో డ్రైనేజీ లైన్ పై దెబ్బతిని ఎప్పుడు కుంచించుకుపోతుందో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియకుండా ఉందని, భయభ్రాంతులలో స్థానిక ప్రజలు తెలియజేశారు. కొన్ని ఇండ్లకు ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లేదని వాపోయారని వివరించారు. త్రాగడానికి మంచినీరు సమయపాలన లేకుండా ఇష్టానుసారం అరగంట నుంచి 45 నిమిషాలు మాత్రమే రావడంతో నీటి ఎద్దడితో ఇబ్బందుల పాలవుతున్నట్లు వివరించారు. సమీపంలో ఉన్న ఈఐపీఎల్ రెడీ మిక్స్ ప్లాంట్ వల్ల వాయు కాలుష్యంతో దగ్గు దమ్ము భారీన పడి స్థానికులు నానా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకోవడం జరిగిందన్నారు. స్థానిక పిల్లలు పెద్దలు వీధి కుక్కల భారీన పడి ఇబ్బంది పడుతున్నారనీ తమ దృష్టికి వచ్చిందన్నారు. తాము తెలుసుకున్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని,అధికారులు సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద ర్నాధ్ రెడ్డి,కిరణ్ యాలాల, సుమనళిని,బొడ్డు శ్రీధర్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగులకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి..

**సింగరేణి వైద్యాధికారి లోకనాథ్ రెడ్డి**



**మందమర్రి,మార్చి24(సూర్యరేఖ)** వడదెబ్బ తగులకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి వైద్యాధికారి లోకనాథ్ రెడ్డి సింగరేణి కార్మికులకు సూచించారు.సోమవారం ఏరియాలోని కెకె ఓసిపిలో వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉద్యోగులు ఎండలో ఎక్కువ సమయం తిరిగ వద్దన్నారు.నీరు ఎక్కువ తీసుకోవాలని శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని,నిమ్మరసం,పండ్ల రసాలు తాగాలని, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని సూచించారు.ఎండలో వెళ్లేటప్పుడు తలకు టోపీ లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలన్నారు.వేపుడు పదార్థాలు తినవద్దని మద్యపానం మాంసం తగ్గించాలని ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు,బిపీ ఉన్నవారు తగు జాగ్రత్తలు వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి రవీందర్,కెకె ఓసిపి మేనేజర్ రామరాజు, ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి రాజేష్ కుమార్ యాదవ్,సంక్షేమ అధికారి సందీప్, అధికారులు కెకె ఓసి ఉద్యోగులు,కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల నిందితులు అరెస్ట్




నిందితుల వివరాలను వెల్లడించిన మంచిర్యాల డిసిపి

**బెల్లంపల్లి,మార్చి 24 (సూర్యరేఖ)** తాండూర్ మండలంలో 247 కేజీల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు పట్టుకున్నారు.సోమవారం డీసీపీ భాస్కర్ వివరాలను వెల్లడించారు. మండలంలోని తనిఖీలు చేయగా రూ.6,17,500 విలువచేసే 247 కిలోల పత్తి విత్తనాలు లభ్యమయ్యాయన్నారు ఐదుగురు కొనుగోలు దారులు,ముగ్గురు డ్రైవర్లను అరెస్టు చేయగా ప్రధాన నిందితుడు మనోహర్ రెడ్డి పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపి రవికుమార్,తాండూర్ సీఐ ఎస్ఐ మాదారం ఎస్సై పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 25 మార్చి 2025

# మహనీయుల జయంతి ఉత్సవాలకు అండగా ఉంటాం

**మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవాల కమిటీ సభ్యులతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మార్చి 24**దేశానికి మహనీయులు చేసిన సేవలను జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహాత్మ జ్యోతిరావు పూలే 2025 ఉత్సవాల కమిటీ రాజేంద్రనగర్ వ్యవస్థాపక అధ్యక్షులు కే. కృష్ణమాచారి,మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజులు అన్నారు.సోమవారం కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాల కమిటీకి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిర్వహించబోయే మహనీయుల ఉత్సవాలకు సహకరించాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కోరినట్లు వివరించారు.ఈ మేరకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సైతం సానుకూలంగా స్పందించారన్నారు. మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలకు అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు వివరించారు




ఈ కార్యక్రమంలో అడికె అర్జున్ ,కర్ణం యాదయ్య ముదిరాజ్,భంగి శ్రీను,మల్లి కార్జున్ గౌడ్,ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షులు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారామోని రాధకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్,మీడియా సెల్ కన్వీనర్ బాబు రావు,కొండల్ ముదిరాజ్, యాదన్న,శ్రీనివాస్ గౌడ్,రాపోలు సత్తయ్య, భీక్షపతి, జగదీష్, బోయ రమేష్,వేముల రమేష్, వెంకటేష్,మల్లేష్ చారి,మజ్జిగ నరసింహ యాదవ్, చెరుకుల రవి, మమీళ్లా మహేష్, పుస్తకాల వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన లక్ష్మీ నరసగౌడ్..

**కామారెడ్డి,మార్చి 24(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా క్రీడా సంఘం అధ్యక్ష పదవికి ఉదయం 11 గంటలకు లక్ష్మీ నరసగౌడ్ నామినేషన్ వేశారు.నామినేషన్ వేసినా అనంతరం ఆయన మాట్లాడుతూ... సభ్యులు తనపై నమ్మకంతో గెలిపిస్తే క్రీడా సంఘ భవనాన్ని నిర్మిస్తానని ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆడిట్ చేపిస్తానని అన్నారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సంఘాన్ని అభివృద్ధి చేస్తానని నర్సాగౌడ్ తెలిపారు.మీ అందరి సహకారంతో 9 నెలల లోపు క్రీడా సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.మన రియల్ ఎస్టేట్ రంగంలో ఎలాంటి విభేదాలు లేకుండా ఏజెంట్లకు ఏమైనా ప్రాబ్లం ఉన్నచో మా కార్యవర్గంతో కలిసి ప్రాబ్లం న్యాయపరంగా పరిష్కరిస్తానని లక్ష్మీ నరసగౌడ్ తెలిపారు.



# అకాల వర్షాల వల్ల వివిధ ఉద్యాన పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు

**కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**

**సిద్దిపేట,మార్చి 24** అధిక వర్షం వల్ల నిలిచిన నీటిని వీలైనంత వరకు నీటిని 24 గంటలలోపు బయటకు పంపాలని,అదే విధంగా నీరు నిలిచి పోయే పరిస్థితులను నివారించడానికి ఎత్తైన కట్టలతో సరైన పారుదల సౌకర్యాన్ని అందించాలిని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి సూచించారు.ఈ సందర్భంగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు.గాలికి దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటికి 20 గ్రా.కలిపి పేస్ట్ లాగ చేసి పూయాలి.తెగుళ్ళ వ్యాప్తికి అనుకూలంగ ఉండే కింద రాలిపోయిన పండ్లను సేకరించి దూరంగ వేసి నాశనం చేయాలని తెలిపారు.ప్రస్తుతం పక్షి కన్ను తెగులు వచ్చే అవకాశం ఉందని,నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటికి 3 గ్రా.కలిపి పిచికారి చేయాలి.అదే విధంగా బాక్టీరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.కాబట్టి స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.5 గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి,పండ్ల పరిమాణం పెరగడానికి ఒక లీటర్ నీటిలో పొటాషియం నైట్రేట్ 10 గ్రా.కలిపి పిచికారి చేయాలి,పగుళ్లు రాకుండా ఉండటానికి ఒక లీటర్ నీటికి బొరాన్ 1.25 గ్రా.కలిపి పిచికారి చేయాలి,కాపర్ ఆక్సీ క్లోరైడ్,స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్,కేఎన్ 3,బోరాన్ నాలుగు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవచ్చు అని తెలిపారు.ప్రస్తుతం తడి వాతావరణం వల్ల పండు ఈగ గ్రుడ్లు పెట్టె అవకాశం ఉంది.నివారణకు మిథైల్ యూజీనాల్ (ఎర) ఉచ్చులను ఎకరానికి 10-20 అమర్చు కోవాలని సూచించారు.



**- ఎగుమతిదారులు పండ్లను,పండ్ల సంచులతో కప్పినచో నాణ్యమైన పండ్లను పొందవచ్చు..**

**-టమాట..**

కాయలకు పగుళ్లు వచ్చే అవకాశం ఉంది.కనుక బొరాక్స్ ఒక లీటర్ నీటికి 2 నుండి 3 గ్రా. కలిపి పిచికారి చేయాలి.పూత దశలో ఉంటే,పూత రాలిపోకుండా ఉండటానికి ప్లానోఫిక్స్ ఒక మి.లీ.,4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు.

**- సూక్ష్మపోషక మిశ్రమాన్ని ఒక లీటర్ నీటికి 5 గ్రా. కలిపి పిచికారి చేయాలి..**

**- పసుపు..**

వర్షాల వల్ల ఆరబెట్టిన పసుపు తడిసిపోయే ప్రమాదం ఉంది.అందుబాటులో ఉన్న ప్లాస్టిక్ షీట్స్ ను కప్పడం ద్వారా దీనిని నివారించవచ్చని డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు.

## 292 కింటల్లా అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ పట్టివేత..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మార్చి 24 (సూర్యరేఖ)** ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ ప్రచారం జోరుగా కొనసాగుతుండగా ప్రస్తుతం పంపిణీ అయ్యేటటువంటి దొడ్డు బియ్యాన్ని ప్రజలు తిన కపోవడంతో రేషన్ బియ్యం వ్యాపారులకు ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.ఓవైపు అధికారులు దాడులు నిర్వహిస్తూ గాంజా ట్రాక్స్ ఆక్రమ పిడిఎఫ్ పై కొరడా ఝురిపిస్తున్న..పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ఏమాత్రం ఆగడం లేదు.నిజాంబాద్ జిల్లా బోధన్ నుండి కొంతమంది అక్రమ పిడిఎస్ దందావ్యాపారులు లారీలో 292 క్వింటాల అక్రమ పిడిఎఫ్ బియ్యం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రవాణా చేస్తుండగా సోమవారం నిర్మల్ జిల్లా ఇచ్చోడ వద్ద భారీగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని పోలీసులకు పట్టుబడింది.కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు..



**శివంపేట,మార్చి24 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని కొంతాన్ పల్లి గ్రామంలో శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి,సికెఆర్ యూత్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా చింతల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ స్వామివారి ఆశీస్సులు అందరి పైన ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## 'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోండి

**తహశీల్దార్ సతీష్ కుమార్**



**మందమర్రి,మార్చి24(సూర్య రేఖ)** భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మందమర్రి మండలంలోని బాధిత రైతులు,ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని తహశీల్దార్ సతీష్ కుమార్ సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు.మండలంలోని క్యాతనపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 348,15 లలో నెలకొన్న సరిహద్దు తగాదాలకు పరిష్కార మార్గం చూపాలని కోరుతూ భూ యజమానులు దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో నేటి వరకు భూతగాదాలకు సంబంధించిన ఏడు దరఖాస్తులు రావడం జరిగిందని,అందులో రెండు దరఖాస్తులను పరిశీలన చేసి పరిష్కరించడం జరిగిందని,మిగిలిన ఐదు దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలోని రైతులు,భూ యజమానుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకొని తమ భూములపై ఉన్న తగాదాలను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మందమరి ఎస్సై ఎస్ రాజశేఖర్,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

# అటవీశాఖ కార్యాలయానికి తాళం వేసిన మున్సిపల్ అధికారులు







**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా24 (సూర్యరేఖ)** ఉమ్మడి ఆదిలాబాద్ లోని మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో మున్సిపల్ అధికారులు పన్నుల విషయంలో ఏకాగ్రత సాధించారు. పన్నుల వసులే లక్ష్యంగా పెట్టుకొని కఠినంగా పన్నులు వసూలు చేస్తున్నారు.చెన్నూర్ స్థానిక అటవీశాఖ కార్యాలయానికి సంబంధించి దాదాపు 8 సంవత్సరాల నుండి అడవిశాఖ అధికారులు మున్సిపల్ కార్యాలయానికి పన్నులు చెల్లించకపోవడంతో మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో సోమవారం చెన్నూర్ మున్సిపల్ అధికారులు స్థానిక అటవీశాఖ కార్యాలయానికి చేరుకొని అడివిశాఖ కార్యాలయానికి తాళం వేయడం జరిగింది.తదుపరి అడివిశాఖ అధికారులు బయట వరంలో కూర్చుని తమ కార్యాలయానికి సంబంధించిన పనులను పూర్తి చేసుకున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి మున్సిపాల్ కార్యాలయానికి చెల్లించవలసిన బకాయిని తొందరగా చెల్లించాలని మున్సిపల్ అధికారులు అటవీ శాఖ అధికారులకు తెలిపారు.

# పిజెటిఏయు బోధన సిబ్బందికి ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ ను విడుదల చేయాలి





ఆర్థిక శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎం.పి ఈటెల రాజేందర్

**రాజేంద్రనగర్, మార్చి 24** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ ను విడుదల చేయించ వలసిందిగా కోరుతూ సోమవారం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది యొక్క ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ విషయంలో సహకరించమని వారికి కేంద్రం నుంచి రావలసిన 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్‌గా రిలీజ్ చేయాలని విన్నవించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాస) వినతి పత్రాన్ని కూడా జతచేస్తూ ఆర్థిక శాఖ మంత్రి ఒక వినతి పత్రాన్ని కూడా ఇచ్చారు. ఈటెల రాజేందర్ తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్ కూడా ఆర్థిక శాఖ మంత్రిని కలిసి విన్నవించారు. యూనివర్సిటీ బోధన సిబ్బందికి సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈపీఆర్ సి ఆరియర్స్ యొక్క సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్,పార్లమెంట్ సభ్యులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

గణేష్ నాయక్



**కామారెడ్డి,మార్చి 24(సూర్యరేఖ)** ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఒక ఆదివాసి కార్పొరేటర్ సుజాతని అవమానం చేసే పద్ధతిలో మాట్లాడి సుజాతకు అవమానపరిచినందుకు ఎమ్మెల్యే సుధీర్ మాట్లాడినందుకు వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లంబాడాహక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి చైర్మన్ రానా ప్రతాప్ రాథోడ్ నాయక్,లంబాడ హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ. చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా సుధీర్ రెడ్డి చేసిన తప్పులకు వ్యతిరేకంగా అన్ని రకాలుగా కొట్లాడుతామని సుజాత కుటుంబానికి అండగా నిలబడతామని గణేష్ నాయక్ తెలియజేశారు.ఒకవైపు రాజ్యాంగపరంగా కొట్లాడుతూనే రెండోవైపు సుధీర్ రెడ్డిని రాజకీయ సమాధి చేస్తామని స్పష్టం చేశారు. సుధీర్ రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరాడని ఆరోపించారు.కుల అహంభావంతో స్త్రీల పట్ల చులకన భావం తో మగ దురాహంకారంతో వ్యవహరిస్తున్నప్పటికీ వంటి వ్యక్తి చట్టసభల్లో ఉండడానికి అర్హుడు కాదని,వెంటనే అతన్ని చట్టసభల నుంచి తొలగించాలని సుధీర్ రెడ్డికి ఏమాత్రం నైతిక విలువలు ఉన్న వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, రాజ్యాంగం మీద ఆయన చేసిన ప్రమాణానికి ఆయన కట్టుబడి లేదని తెలియజేశారు. ఎల్బీనగర్ ప్రజలు రాష్ట్ర గిరిజనులు ఈ సంఘటన పట్ల స్పందించి సుజాత కుటుంబానికి ఆదివాసి గిరిజన బంజారా లంబాడ సంఘాలు సుజాత కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని గణేష్ నాయక్ తెలియజేశారు. గిరిజన బంజారా జాతి సుజాత కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉండి అండగా నిలబడతామని తెలియజేశారు. త్వరలోనే జాతీయ ఎస్టీ కమిషన్ ని ఢిల్లీకి వెళ్లి కలుస్తామని గణేష్ నాయక్ తెలిపారు. అన్ని రాజ్యాంగబద్ధ సంస్థల్లో సుధీర్ రెడ్డికి వ్యతిరేకంగా కంప్లీట్ చేసి న్యాయాన్ని పొందుతామన, ఆదివాసి లంబాడ బంజారా గిరిజన నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆదివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బానోత్ గణేష్ నాయక్, బద్రీ నాయక్,లాలు నాయక్,చతిస్ నాయక్,మనీ నాయక్,గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు...

ఇలియాస్ అలీ.



**కామారెడ్డి,మార్చి 24(సూర్యరేఖ)** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదర కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ అలీ అన్నారు అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియ జేశారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీల కోసం అభివృద్ధి పనులు చేస్తుందని ఆయన అన్నారు.తెలంగాణ డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దడానికి శ్రమిస్తున్నాడని ఆయన తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని ఇలియాస్ అలీ కోరారు.ఇఫ్తార్ విందుల తో సోదర భావం పెంపొంది.ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందని ఆయన అన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ శాంతులతో ఉండాలని ఇలియాస్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్లరాజు పాల్గొన్నారు

## 2025-26 సంవత్సర వ్యాపార లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి



**తుర్కయంజాల్,మార్చి24(సూర్య రేఖ)** తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని వ్యాపారులంతా సకాలంలో వ్యాపార లైసెన్సులు చెల్లించుట ద్వారా పురాభివృద్ధికి సహకరించాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలియజేశారు.ఆర్థిక సంవత్సరం 2024-25 వ్యాపార లైసెన్సులు చెల్లించని వారు త్వరగా చెల్లించాలని కోరారు. వ్యాపార లైసెన్సులను వ్యాపారులంతా పునరుద్ధరించుకోమని, 2025-26 ఆర్థిక సంవత్సరం వ్యాపార లైసెన్సులను ముందస్తుగా 2025 మార్చి 31వ తేదీలోపు చెల్లించాలని కోరారు.లేని యెడల 25% జరిమానా తప్పదన్నారు.సకాలంలో వ్యాపార లైసెన్సులను చెల్లించడం ద్వారా పుర పరిధిలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులకల్పనకు కృషి చేస్తామని, తద్వారా పురపాలక సంఘం అభివృద్ధి చెందుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,జవాన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో తైబజార్ వేలంపాట వాయిదా



**రామయంపేట,మార్చి24(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీలో 2025-26 సంవత్సరంనకు గాను ఏప్రిల్ 1 నుంచి 31 మార్చి 2026 వరకు తైబజారు వసూలు చేయుటకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరగాల్సిన టై బజార్ వేలం పాట కార్యక్రమం వాయిదా వేసినట్టు మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తై బజార్ వేలం కోసం మున్సిపల్ కార్యాలయం లో ఎవరు ధారావతు చెల్లించి దరఖాస్తు చేసుకోలేదని అందుకుగాను,ఈ వేలం పాట వాయిదా వేసినట్లు మళ్లీ తిరిగి తై బజార్ వేలం వేసే ముందు తై బజార్ నిర్వాహకులకు సమాచారం ఇస్తామని ఆయన తెలిపారు.

# అక్రమ వెంచర్ల యవ్వారంలో డొంక తిరుగుడు సమాధానాలు ఇస్తున్న అధికారులు

**లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఏర్పడ్డ అక్రమ వెంచర్..**
**పూర్తి లేఔట్ పర్మిషన్ లేకుండానే వెంచర్ ఏర్పాటు..**
**నిమ్మకు నీరత్తినట్లు ప్రవర్తిస్తున్న తహశీల్దార్..**
**పొంతన లేని సమాధానాలతో సరిపెట్టుకుంటున్న పంచాయతీ సెక్రెటరీ..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మార్చి24 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి అక్రమ వెంచర్ ఏర్పాటు చేశాడు.అయోధ్య పేరుపై ఏర్పడ్డ వెంచర్ పూర్తిస్థాయిలో లేఅవుట్ పర్మిషన్ లేకపోయినా అతని వెంచర్లో గల 60 ఫీట్ల రోడ్డులో కొంత అసైన్డ్ భూమిని కబ్జా చేసి వెంచర్లను ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.వెంచర్ లోని ప్లాట్లను అమ్మకానికి పెడుతున్నా సంబంధిత అధికారులు తమకేం పట్టిందిలే అన్న చందంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.కొంతమంది సమాచారం ఇచ్చినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.ఈ విషయమై లక్షెట్టిపేట తహశీల్దార్ దిలీప్ కుమార్ ను వివరణ కోరగా సర్వేయర్ ను పంపించి,ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని చెప్పారని,కానీ ఇప్పటివరకు సర్వేయర్,తహశీల్దార్లు అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు.సూరారం పంచాయత్ సెక్రెటరీ ఈ విషయమై ఆమె దృష్టికి తీసుకువెళ్లగా వారికి నోటీసులు పంపించామని, లేఅవుట్ పర్మిషన్ గురించి పూర్తి వివరాలు తెలియదని పొంతన లేని సమాధానం చెబుతున్నట్లు తెలుస్తుంది.నోటీసులు పంపించి వెంచర్ దగ్గర బోర్డు ఏర్పాటు చేస్తామని,చెప్పి గ్రామ పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ఈ వెంచర్ పై చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారి మాత్రం దర్జాగా ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకపోయినా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లను అమ్మకానికి పెట్టి అమాయకులకు అంటగట్టి చేతులు దులుపుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని స్థానికంగా చర్చ జరుగుతుంది.







సంబంధిత అధికారులకు సమాచారం తెలిసినా స్పందించకపోవడంపై మతలబు ఏంటో అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డాక్యుమెంట్ వివరణకై పంచాయతీ సెక్రెటరీనీ చరవాణిలో సంప్రదిస్తే తహశీల్దార్ కు వివరణ పంపించామని, లక్షెట్టిపేట తహశీల్దారును వివరణ కోరితే అది పంచాయతీ సెక్రెటరీ పరిధిలో విషయమని ఒకరిపై ఒకరు ఇరువురు డొంకతిరుగుడు సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తుంది.

**అధికారుల నిర్లక్ష్యమే ఆసరా..!**

అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరా చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారి తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్టు సమాచారం.ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పొంతనలేని సమాధానాలతో తప్పించుకోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ వెంచర్ కు అడ్డుకట్ట వేయాలని,లేనిచో కొనుగోలుదారులు మునుమందు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు కోరుతున్నారు.

# దైవ సేవకులు రెవరెండ్ పాల్ రెడ్డి గుండె పోటుతో మృతి

**శంషాబాద్,మార్చి 24** శంషాబాద్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు,రాయన్నగూడ గ్రామంలో సేవ చేస్తున్న రెవరెండ్ పాల్ రెడ్డి (57) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయన మరణ వార్త గురించి తెలుసుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గండిపేట్, రాజేంద్రనగర్,శంషాబాద్ మండలాలకు చెందిన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, వివిధ సంఘాల పాస్టర్లు శంషాబాద్ లోని ఎయిర్ పోర్టు కాలనీలో గల రెవరెండ్ పాల్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతిక కాయం వద్ద పాల్ రెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు.పాల్ రెడ్డి నిస్వార్థంగా యేసయ్య సేవ జరిగించారని గుర్తు చేసుకున్నారు. యేసయ్య సేవలో పాల్ రెడ్డి నిక్కచ్చిగా ఉండేవారన్నారు.ఇటీవల కాలంలో రాయన్న గూడ లో చర్చ్ విషయంలో ఎన్నో అభ్యంతరాలు వచ్చినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. అందుకు బాలాపూర్ కు చెందిన బ్రదర్ సాయిలు ఎంతగానో సహకారం అందచేసారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన సేవ వర్థిల్లాలని ప్రార్థించారు.సమాధి కార్యక్రమాలలో రాయన్న గూడ ఎర్మోన్ చర్చ్ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. సమాధి కార్యక్రమాలు రెవరెండ్ స్తుతి కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. సమాది కార్యక్రమాలను రెవరెండ్ కె.సుందర్ పాల్ నిర్వహించగా, రెవరెండ్ సామ్యూల్ ప్రసాద్ వాక్యం వివారించారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ లీడర్ బ్రదర్ సాయిలు, రాజేంద్రనగర్ ,శంషాబాద్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అద్యక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్,రెవరెండ్ జోసెఫ్ చావ్లా,రెవరెండ్ సేతు సురేందర్, రెవరెండ్ గ్లోరీ బాబు,రెవరెండ్ సామ్యూల్ ప్రసాద్,పాస్టర్ ప్రకాశం, నియోజకవర్గానికి చెందిన పాస్టర్లు రెవరెండ్ ఈ. మనోహరం



రెవరెండ్ జే.పీ.పాల్,రెవరెండ్ సీ.హెచ్ సునీల్ సామ్యూల్, రెవరెండ్ పాల్ దేవరాజ్, రెవరెండ్ రాజా రాం, రెవరెండ్ ప్రణీత్ బాబు,పాస్టర్ లీనా కుమారి,రెవరెండ్ గుంటి దానియేలు,రెవరెండ్ కృష్టాపర్, రెవరెండ్ బట్టు శ్రీకాంత్,పాస్టర్ సీహెచ్. దినకర్,రెవరెండ్ భాస్కర్, పాస్టర్ రాజు,పాస్టర్ జాన్సన్,పాస్టర్ థామస్,పాస్టర్ జాన్,పాస్టర్ గిద్యోన్, పాస్టర్ కుమార్ నాయక్, పాస్టర్ కృపాపాల్,పాస్టర్ లీలమ్మ, పాస్టర్ నరేందర్,బ్రదర్ అప్పారెడ్డి గూడెం భీమయ్య దానియేలు,లు పాల్గొన్నారు.

**ఈ నెల 31న జ్ఞాపకార్థ కూడిక :**

ఈ నెల 31న రాయన్న గూడ చర్చిలో ఉదయం 10 గంటలకు రెవరెండ్ పాల్ రెడ్డి జ్ఞాపకార్థ కూడిక నిర్వహించడం జరుగుతుందని చర్చి సభ్యులు తెలిపారు.

## బండి సంజయ్ పై కేసు నమోదు చేయాలి

**పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు**



**మందమర్రి,మార్చి24(సూర్య రేఖ)**కేసీఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై కేసు నమోదు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ నాయకులతో కలిసి చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మందమర్రి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.కేసీఆర్ కు బీదర్ లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉందని,అక్కడ ప్రింటింగ్ చేసిన నోట్లను ఎన్నికల్లో పంచి పెట్టారంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకులు ఖండించారు.ఈ మేరకు మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జె రవీందర్ ఆధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ సోమవారం ఎస్సై రాజశేఖర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఆయన పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.తెలంగాణకు కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చే దమ్ములేని ఆయన తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు.చేతనైతే తెలంగాణకు నిధులు మంజూరు చేయించాలని, మరోసారి కెసీఆర్ పై,బీఆర్ఎస్ పార్టీపై నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,టీబీజీకేఎస్ నాయకులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు,మహిళా నాయకురాలు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**రామాయంపేట,మార్చి24(సూర్యరేఖ)**రెడ్ క్రాస్ సొసైటీ,రాష్ట్ర కార్యదర్శి, సీఈఓ ప్రొఫెసర్ ఏ.శ్రీరాములు ఆదేశాల మేరకు తూప్రాన్ లోని వివిస్టి ఇండస్ట్రీస్ సహాయ సహకారంతో ఈ నెల 25 వ తేదీన మంగళవారం ముప్పిరెడ్డిపల్లి విలేజ్ లోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు,జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస శర్మ తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.ఉచితంగా మెడిసిన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని,పేషెంట్లకు తోచిన విధంగా తమ సంస్థ సభ్యులు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో జరిగే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో అవసరం ఉన్న వ్యక్తులు పాల్గొని,డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకొని,ఉచితంగా ఇచ్చే మందులను తీసుకెళ్లాలని వారు కోరారు.అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయబడుతుందని తెలిపారు.వైద్య శిభిరం సందర్భంగా సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు ముప్పిరెడ్డిపల్లేకు చేరుకొని గ్రామపంచాయతీ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు.గ్రామంలో ఉన్న వివిధ పార్టీల నాయకులతో చర్చించారు.వైద్య శిబిరం విజయవంతం కావడానికి కృషి చేయాలని కోరారు.వైద్య శిబిరంలో పాల్గొనాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు పి.లక్ష్మణ్ యాదవ్,దామోదర్ రావు,సతీష్ తో పాటు ఆశావర్కర్ లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పది రోజుల ముందుగానే వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కేకే 5 గని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్

**మందమర్రి,మార్చి24(సూర్య రేఖ)** 2024-25 వార్షిక సంవత్సరానికి కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 10 రోజుల ముందుగానే కేకే 5 గని అధిగమించిందని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ..ఏరియాలోని కేకే 5 గనికి వార్షిక సంవత్సరానికి కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 10 రోజుల ముందుగానే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అందుకు కృషి చేసిన ప్రతి ఒక్క ఉద్యోగిని,సూపర్వైజర్లను,అధికారులను అభినందించారు.ప్రతి సంవత్సరం భవిష్యత్తులోను మందమర్రి ఏరియాలో మరెన్నో రికార్డులు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని,సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధించినందుకు గాను అధికారులకు,సూపర్వైజర్లుకు,అధికారుల సంఘానికి,యూనియన్ నాయకులకు,ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేకే 5 గని ఇంచార్జి మేనేజర్ చీకటి రమేష్,ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,అసిస్టెంట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్,ఇతర ప్రతినిధులు,వెల్ఫేర్ అధికారులు ఎం కార్తీక్,ఏ రవళి తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్






**బెల్లంపల్లి,మార్చి24(సూర్య రేఖ)** ఒకే దేశం ఒకే ఎలక్షన్ దేశమంతటా ఒకే ఎన్నిక నిర్వహించుకోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం జరగదని బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర అన్నారు.బెల్లంపల్లి బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశం మరింత అభివృద్ధిలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. దేశ ప్రజలు అధిక సంఖ్యలో ఓటును వినియోగించుకునే అవకాశం ఉంటుందని,కొన్ని సమయాలలో కొంతమంది ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితిలో ఉందని తెలియజేశారు.దేశ అభివృద్ధి కూడా ఉంటుందని తెలిపారు.తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్,అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్,జిల్లా కార్యదర్శి గోవర్ధన్,పట్టణ వన్ ఎలక్షన్ వన్ నేషన్ కన్వీనర్ కునిరాజుల అరవింద్,సీనియర్ నాయకులు కేశవరెడ్డి,జీదుల రాములు,దూది ప్రకాష్,వడ్నాల స్వామి,డాక్టర్ బ్రహ్మానందం,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్,మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,ఎస్సీ మోర్చా కార్యదర్శి కోడి సురేష్,కల్లేపల్లి నవీన్,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత,లీగల్ సెల్ కన్వీనర్ నల్లుల సంగీత, బూత్ అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్, కోదాటి కళావతి,ఇల్లందుల ఊహ, ప్రసన్న,గంపల చంద్రమౌళి,ఓం సాయి, గౌస్ షేక్,బాబా,గర్రెపల్లి రాకేష్,గుమాస రాజేష్, కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ధర్మారంలో ఘనంగా టీబీ దినోత్సవం..




**రామయంపేట,మార్చి 24 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని ఆస్పత్రి ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ... ప్రపంచంలో టీబీ నివారణ రహిత దేశంగా మార్చుడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి సంవత్సరం టీబీ దినోత్సవం జరుపుతున్నట్లు తెలిపారు.రామాయంపేట మండల వ్యాప్తంగా ఎవరికైనా టీబీ లక్షణాలు దగ్గు తెమడ కలిగిన వారు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన పరీక్షలు చేసుకొని మందులు తీసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ,సిహెచ్ ఓ కొండయ్య, హెచ్ఈఓ రామారావు,హెడ్ నర్స్ రాణి, మనోహర,సూపర్వైజర్లు ఉజ్వలరాణి,దీవెన ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం..

**మండల తహసిల్దార్ రజనీకుమారి**




**రామయంపేట,మార్చి 24 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ...జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వారం ప్రజావాణి కార్యక్రమానికి భూ సమస్యలకు సంబంధించి 3 దరఖాస్తులు వచ్చాయని,డబుల్ బెడ్ రూమ్ కు సంబంధించి 1 దరఖాస్తు వచ్చిందని,మొత్తం 4 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.రామాయంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని,ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అందజేత



**మందమర్రి,మార్చి24(సూర్య రేఖ)**పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను సాంకేతిక పరిజ్ఞానం (సిఈఐఆర్ పోర్టల్) ద్వారా వాటి జాడ తెలుసుకుని స్వాధీన పరచుకున్న మొబైల్స్ లను పట్టణ పోలీస్ స్టేషన్ లో సోమవారం పట్టణ ఎస్సై ఎస్.రాజశేఖర్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ..గత ఆరు నెలల క్రితం నుండి వివిధ సందర్భాలలో పలువురు బాధితులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా, బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు నమోదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను వెతికి,పట్టుకొని, బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా 24 గంటల లోపు ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోగలరని,దీంతో మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు పోలీసుస్టేషన్ పరిధిలో సుమారు 150 పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన పట్టణ పోలీస్ స్టేషన్ టెక్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఎస్సై అభినందించారు.ఈ సందర్భంగా బాధితులు పట్టణ ఎస్సైకి,పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టన్ను మామిడి రూ.1.22 లక్షలు

**వరంగల్ :** వేసవి వచ్చేసింది?! దీంతో తెలుగు రాష్ట్రాల్లో మామిడపండ్ల సీజన్ మొదలైపోయింది. ఇప్పటికే కోతకు వచ్చిన పంటను? మార్కెట్లకు తరలిస్తున్నారు. పలుచోట్ల విక్రయాలు కూడా కొనసాగుతున్నాయి. అయితే ఇందులో బంగినపల్లి మామిడికి మంచి పేరు ఉంటుంది. మామిడిలో ఎన్నో రకాలు ఉన్నప్పటికీ? బంగినపల్లికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందేస్థానికం నుంచి ప్రపంచం వరకు బంగినపల్లి మామిడిపండ్లు ఎగుమతి చేస్తుంటారు. అయితే గురువారం వరంగల్ లోని ఎనుమాముల ముసలమ్మకుంటలో నూతన మామిడి మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగినపల్లి మామిడి రికార్డ్ ధర పలికింది.జిల్లా కలెక్టర్ తో పాటు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా మార్కెట్ లో నిర్వహించిన వేలంలో వ్యాపారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇందులో బంగినపల్లి మామిడికి టన్ను రూ.1.22 లక్షల వరకు పలికింది. ఈ సీజన్ లోనే కాదు మార్కెట్ చరిత్రలోనే ఇంత ధర పలకటం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.


## ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు భద్రత




**కాసిపేట,మార్చి24(సూర్య రేఖ)** ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించుకోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం జరగదని మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక పై సోమవారం కాసిపేట మండ కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాలలో బిజెపి మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ. భారతదేశం మరింత అభివృద్ధిలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఓటింగ్ శాతం పెరగడానికి అవకాశం ఉంటుందని,తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం కన్వీనర్ పెద్దపల్లి శంకర్,బిజెపి మండల సీనియర్ నాయకులు దేవునూరి సంతోష్,మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బాలరాజు,బిజెపి నాయకులు చారులత,కార్తీక్ పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ కలీం,ఉపాధ్యాయుల్లు శ్రీ వర్ధన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు కొమ్మలను తొలగించి బస్సు సౌకర్యం పునః ప్రారంభించండి

**బిజెపి మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్**




**కాసిపేట,మార్చి24(సూర్య రేఖ)** కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప గ్రామం నుండి గట్రపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడం వలన ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు రాకపోకలు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ ప్రజావాణిలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.రహదారి పక్కన ఉన్న చెట్టు కొమ్మలను తొలగించి మరల బస్సు సౌకర్యం పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.తద్వారా ప్రజలకు ప్రయాణికులకు లాభం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెద్దపల్లి శంకర్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు ఇస్లావత్ సంపత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో నిరసనలు

**ఇండియా అలయన్స్ స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ధర్నా**

**జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ,ఎన్ఎస్ యుఐ పార్లమెంట్ మార్చ్**

**రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామితో పాల్గొన్న వల్లిగారి సాయి కుమార్**




**హత్నూర,మార్చి24(సూర్య రేఖ)** బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఇండియా అలయన్స్ స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో సోమవారం జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ,ఎన్ఎస్ యుఐ పార్లమెంట్ మార్చ్ లో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామితో కలిసి సంగారెడ్డి జిల్లా రాష్ట్ర కార్యదర్శి వల్లిగారి సాయి కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా యుజిసి డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్,ఎన్ఈపి 2020ని రద్దు చేయాలని,పేపర్ లీక్లను నిలిపి,విద్యార్థుల భవిష్యత్ను రక్షించాలనే ప్రధాన డిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ,ఎన్ఎస్ యుఐ ప్రధాన బాధ్యత తీసుకుని ఢిల్లీలో నిరసనలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో విద్యార్థి సంఘాలనాయకులు ఎన్ఎస్ యుఐ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలతో ఆర్థిక భారం తగ్గుతుంది



**బెల్లంపల్లి,మార్చి24(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణంలో బిజెపి కార్యాలయంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యశాలను బిజెపి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయ పరిషత్ ప్రెసిడెంట్ నల్లుల ఆయనకు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ..జమిలి ఎన్నికల నిర్వహణతో దేశం పై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు.అనేక రకాల వ్యవస్థల సమయం మిగిలిపోతుందన్నారు.ఎంపీ,ఎమ్మెల్యేల ఎన్నిక ఒకేసారి ఉండడం వలన ఓటుకు సమయం వృథా కాదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొయ్యల ఏమాజీ,పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## 10 రోజుల్లో 'కోర్ట్' వసూళ్లు ఎంత?

కొన్నిసార్లు అదృష్టం కలిసొచ్చి చిన్న సినిమాలు సూపర్ హిట్ అవుతుంటాయి. రెండు మూడు రెట్ల లాభాలు గడించేస్తుంటాయి. అలా రీసెంట్ టైంలో 'కోర్ట్' మూవీ సూపర్ హిట్ అయింది. నాని నిర్మించిన ఈ చిత్రం ఊహించని వసూళ్లు సాధిస్తోంది. తాజాగా ఓ రికార్డ్ మార్క్ చేరుకుంది. కేవలం రూ.9-10 కోట్లతో నిర్మించిన కోర్ట్ మూవీ.. రిలీజ్ కి ముందు ఓటీటీ డీల్ పూర్తయింది. అలా సేఫ్ జోన్ లోకి వెళ్లింది. ఇక థియేటర్లలోకి వచ్చిన తర్వాత ప్రీమియర్ల నుంచి హిట్ టాక్ సొంతం చేసుకుంది. తొలి వీకెండ్ లోనే లాభాల్లోకి వెళ్లిపోయిన ఈ చిత్రం.. 10 రోజుల్లో రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేశారు. మైనర్ బాలికల రక్షణ కోసం ఉన్న పోక్సో చట్టం బ్యాక్ డ్రాప్ స్టోరీతో కోర్ట్ మూవీ తీశారు. మంగపతిగా శివాజీ, లాయర్ గా ప్రియదర్శి చేయగా.. టీనేజీ ప్రేమికులుగా హర్ష రోషన్, శ్రీదేవీ ఆకట్టుకున్నారు. ఈ చిత్ర డిజిటల్ హక్కుల్ని నెట్ ఫ్లిక్స్ దక్కించుకుంది. మరి ఎప్పుడు స్ట్రీమింగ్ చేస్తారనేది చూడాలి?

## అల్ట్రా స్టైలిష్ లుక్‌లో సూపర్ ట్రెండీగా ఫరియా అబ్దుల్లా కొత్త లుక్ అభిమానులు ఫిదా





## 'దేవర' కోసం జపాన్‌కు ఎన్టీఆర్

జపాన్‌లో కూడా 'దేవర: పార్ట్ 1' సందడి చేయబోతుంది. ఈ క్రమంలో జపాన్‌లో తన సినిమా ప్రమోషన్ కోసం జూనియర్ ఎన్టీఆర్ జపాన్‌కు వెళ్లారు. మార్చి 28న రెగ్యులర్, ఐమాక్స్ ఫార్మాట్‌లలో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తన భార్య ప్రణీతతో కలిసి ఎన్టీఆర్ ఆదివారం బెంగళూరు విమానాశ్రయంలో జపాన్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి అభిమానులతో కలిసి సినిమాని చూడబోతున్నారు. మొత్తానికి ఈ పర్యటనలో ఎన్టీఆర్ స్పీచ్‌లు, అక్కడి ప్రేక్షకులతో గడిపే ఎన్టీఆర్ ప్రత్యేక క్షణాల కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ఇండియన్ సినిమా గ్లోబలైజ్ అయిపోయింది. వరల్డ్ వైడ్‌గా ఇండియన్ సినిమాకి ఫ్యాన్స్ పెరిగిపోవడంతో పాటు కోట్లు కాసులు కురిపించే విధంగా మార్కెట్ భారీ స్థాయిలో పెరిగిపోయింది. అలాగే, ఓవర్సీస్ మార్కెట్ కూడా ఇండియన్ సినిమాకి పెద్ద బలంగా మారింది.

## భైరవిగా తమన్నా అద్భుతంగా నటించారు

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. సూపర్ నేచరల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్‌పై డి.మధు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్నా నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ లెవెల్‌కి తీసుకెళ్ళింది. ఈ సినిమా ఏప్రిల్ 17న థియేటర్స్ లో విడుదల కానుంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ యాక్షన్‌ను కథలలో అద్భుతంగా మిళితం చేయడంలో పేరుతెచ్చుకున్న సంపత్ నంది ఓదెల 2ని పర్యవేక్షిస్తున్నారు. ప్రెస్‌మీట్‌లో హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ "ఓదెల సినిమాని డైరెక్టర్ అశోక్ చాలా అద్భుతంగా తీశారు. ఆ సినిమా చూసినప్పుడే దానికి పార్ట్ 2 ఉండాలని భావించాను. సంపత్ నంది పార్ట్- 2 ఐడియా చెప్పినప్పుడు ఆసక్తికరంగా అనిపించింది. ఇది ఈజీ జోనర్ కాదు. ఒక పల్లెటూరి కథని ఇంత ఆసక్తికరంగా థ్రిల్లింగ్ గా చెప్పడం మామూలు విషయం కాదు. డైరెక్టర్ అశోక్ సినిమాని నెక్స్ లెవెల్‌లో తీశారు"అని అన్నారు. మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ "సినిమాలో భైరవి పాత్రలో తమన్నా చాలా అద్భుతంగా నటించారు. ఈ పాత్ర తమన్నా కోసమే పుట్టింది. ఆమెను వెతుక్కుంటూనే వెళ్ళింది"అని పేర్కొన్నారు. నిర్మాత డి.మధు మాట్లాడుతూ "మహా కుంభమేళాలో రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్‌కి చాలా అద్భుతమైనటువంటి స్పందన వచ్చింది. చాలా ఆర్గానిక్‌గా ఒక విలేజ్‌లో జరిగే స్టోరీ ఇది. కంటెంట్ ని నమ్ముకుని ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమా చేయడం జరిగింది. తమన్నా ఈ సినిమాలో అద్భుతంగా నటించారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అశోక్ తేజ, పూజ, వశిష్ట సింహ, నాగమహేష్, గగన్ పాల్గొన్నారు.





## వికటకవి సిరీస్‌కు ఉత్తమ దర్శకుడిగా అవార్డు.. బాధ్యత పెరిగిందన్న ప్రదీప్

హిందూస్తాన్ టైమ్స్ ఓటీటీ ప్లే అవార్డ్స్ 2025 మూడవ ఎడిషన్ మార్చి 22న ముంబైలో ఘనంగా జరిగింది. అపరశక్తి ఖురానా, కుబ్రా సైత్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులకు అవార్డులు దక్కాయి. 'డిస్పాచ్' సినిమాకుగానూ ఉత్తమ నటుడిగా మనోజ్ బాజ్‌పాయ్, 'భామ కలాపం 2' చిత్రానికిగానూ ఉత్తమ నటిగా ప్రియమణి, 'ది రాణా దగ్గుబాటి షో'తో ఉత్తమ టాక్ షో హోస్ట్‌గా రానా దగ్గుబాటితో సహా పలువురికి అవార్డులు ప్రదానం చేశారు. జీ5లో స్ట్రీమ్ అవుతున్న సూపర్ హిట్ సిరీస్ వికటకవికి గాను ప్రదీప్ మద్దాలి ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నారు. నిఖిల్ అద్వానీ (ఫ్రీడమ్ ఎట్ నైట్)తో కలిసి ఉత్తమ దర్శకుడు (వెబ్ సిరీస్) అవార్డును ప్రదీప్ మద్దాలి పంచుకున్నారు. అనంతరం ప్రదీప్ మద్దాలి.. హిందూస్తాన్ టైమ్స్ ఓటీటీ ప్లే అవార్డ్స్‌కు, అతని తల్లిదండ్రులకు, సిరీస్ యూనిట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపుతో తనపై బాధ్యత మరింత పెరిగినట్లు చెప్పారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,